
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | మార్చి 27, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ ... ఎంపీపీ, ఇద్దరు ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-సంగెం

ఇటీవల 11మంది ఎంపీటీసీలు ఎంపీపీ పై అవిశ్వాస తీర్మాన పత్రాన్ని ఆర్డీఓకు సమర్పించిన అనంతరం మండలంలో రాజకీయ పరిణామాలు రోజురోజుకు కొత్త మలుపులు తిరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం ఎంపీపీ కందగట్ల కళావతినరహరి దంపతులు, నల్లబెల్లి ఎంపీటీసీ కట్ల సుమలత, సంగెం ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజకీయ పరిణామాల మధ్య ఎంపీపీ దంపతులు మండలం నుండి బీఆర్ఎస్ నేతలను తమతో భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరడానికి కృషిచేసి ఆ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చారు. మండల పరిధిలోని బీఆర్ఎస్ నేతలు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పరకాల ఎమ్మెల్యే



రేవూరి ప్రకాశ్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కుంటపల్లి మాజీ సర్పంచ్ కావటి వెంకటయ్యరౌతు నాగయ్య, తిమ్మాపురం మాజీ సర్పంచ్ మాధినేని రాంరెడ్డి,గవిచర్ల మాజీ సర్పంచ్ పతిపాక రమేశ్, మాజీ వైస్ ఎంపీపీ కాగితాల జయలక్ష్మి జగన్నాథ చారి, సంగెం మాజీ సర్పంచ్ రాయపురం మల్లికాంబ ఎల్లయ్య, సంగెం పిఏసిఎస్ డైరెక్టర్ గోపతిరాజు, నుర వీరస్వామి, బుసాని మొగిలి,రౌతు యుగేందర్, దానం స్వామి,మునుకుంట్ల మోహన్,గుండాల మొగిలి, మునుకుంట్ల కోటి,గొల్లపల్లి గ్రామ సీనియర్ నాయకులు కన్నెబోయిన రాజు యాదవ్, మొండ్రాయి నాయకులు గుర్రం సాంబయ్య, కాపుల కనపర్తి గ్రామ సీనియర్ నాయకులు ఆరూరి రాజు తోపాటు, ఉపసర్పంచులు వార్డు మెంబర్లు ఆ పార్టీ నేతలు సుమారు 500 మంది బీ ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

ఈ కార్యక్రమంలో మండల, కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో కలిసి ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 106 వరంగల్ తూర్పు, 107 వర్ధన్నపేట, 103 నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు 809 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 4338 మందిని మొదటివిడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని, అందులో 1072 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1082 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 2184 మంది ఇతర పోలింగ్ అధికారులున్నారు. ప్రతీ బృందంలో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు మరొకపోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం25శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఈఓ, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ శ్రీనివాస్, కలెక్టరే ట్ ఏవో శ్రీకాంత్, ఎన్ఐసి అధికారి అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయలేని వారిని గుర్తించాలి

నవతెలంగాణ-సంగెం



వృద్ధాప్యము, అంగవైకల్యం, దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా పోలింగ్ కేంద్రాలకువచ్చి ఓటు వేయలేని స్థితిలో ఉన్న ఓటర్లను బీఎల్ఓలు గుర్తించాలని తహశీల్దార్ రాజ్ కుమార్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలోమంగళవారం బీఎల్ఓలతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో సెక్టోరల్ ఆఫీసర్ లు, సూపర్ వైజర్లు పాల్గొని బూత్‌లెవెల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించుటకు బిఎల్ఓలు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.రవీందర్, సెక్టోరల్ ఆఫీసర్ రమేష్‌కుమార్, సిహెచ్. యాకయ్య, డి.సాయిరాజ్, కె.రోహిణి, నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్, సూపర్ వైజర్‌లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

ప్రభబండ్లతో శ్రీ లక్ష్మి నరసింహస్వామి జాతర

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మండలంలోని పలు గ్రామాల ప్రజలు ప్రభబండ్లతో ఆకర్షణగా మారాయి. హోలీ పర్వదినాన ప్రభబండ్లు ప్రారంభమై మరుసటి రోజు వరకు స్వామివారిని చేరాయి. గోవింద నామస్మరణతో కోనాపురం గ్రామం మార్మోగింది. స్వామివారి సన్నిధిలో కోరిన కోరికలు తీరుతాయని నమ్ముతారు. వివిధ రాజకీయ పార్టీలు, గ్రా మ ప్రజలు, తండాప్రజలు ప్రభబండ్లు కట్టారు అందులో ప్రత్యేకంగా అలంకరించిన టూ వీలర్ జాతరలో ఆకర్షణగా మారింది. ప్రతి ఏటా కంటే ఈసారి ఎంతో వైభవంగా జాతర నిర్వహించారు. ఈ జాతరకు చెన్నారావుపేట ఎస్సై అరుణ్‌కుమార్, తహశీల్దార్ ఫణికుమార్, ఆర్ఐ స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొమ్మాల జాతరలో ఎన్నికల కోడ్ బేఖాతర్..!





- జాతరలో ప్రభ బండ్ల ప్రదర్శనలు..డీజే సౌండ్‌ల మోత
- రాజకీయ పార్టీల ఆధిపత్య వేదికగా 'కొమ్మాల' జాతర
- సందర్శకులకు అడుగడుగునా అడ్డంకులు..
- గంటల పాటు రోడ్డుపై నిలిచిన వాహనాలు
- ప్రేక్షకుల్లా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు..పోలీసు అధికారులు

నవతెలంగాణ-నర్సంపేట/ గీసుకొండ

కొమ్మాల శ్రీలక్ష్మీ నర్సింహస్వామి జాతరలో రాజకీయ పార్టీలు ఎన్నికలకోడ్‌ను బహటంగా ఉల్లంఘించాయి.. పార్లమెంటరీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా..పలు ప్రధాన రాజకీయ పార్టీలు భేఖాతర్ చేశాయి..చారిత్రక కొమ్మాల జాతరను రాజకీయపార్టీలు వేదికగా చేసుకొని బల ప్రదర్శన చేయడం పట్ల సందర్శకులను విస్మయానికి గురిచేసింది. ఒక్కో ప్రభబండి పేరిట కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు లక్షలు వెచ్చించి ప్రదర్శన చేసినట్లు కన్పిస్తుంది. ఒక నాడు కమ్యూనిస్టులు అమరుల త్యాగాలను, పోరాట విజయాలకు ప్రతీకగా స్పూర్తిని చాటేందుకు జాతరలో ప్రభబండ్లను ప్రదర్శించే వారు. ఈ ఆనవాయితీని అదికాస్తా పాలకపార్టీలు తమ ఆధిపత్యానికి వేదికగా చేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో జాతరలో ప్రతి యేటా శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమయ్యేది. పోలీసులు జాతరలో కొంత కాలం పాటు రాజకీయ పార్టీల ప్రభబండ్లను నిషేధించారు. మిగతా సాధరణ సమయంలో ఎలా ఉన్నా అందుకు భిన్నంగా ఈసారి పార్లమెంటరీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. జాతరలో ప్రభబండ్లను నిషేధిస్తున్నట్లు పోలీసు అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు.

అయినా భేఖాతర్ చేస్తూ ఇంతకు ముందెన్నడూ లేని విధంగా ఈ నెల 25 రాత్రి నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు భారీసంఖ్యలో పలు రాజకీయ పార్టీలు ప్రభబండ్ల ప్రదర్శన సాగించి బలాన్ని చాటుకొన్నాయి. నర్సంపేట- వరంగల్ ప్రధాన రహదారిపై గిర్నిబావి నుంచి కొమ్మాల వరకు గంటల తరబడి వాహనాలు నిలిచి ట్రాఫిక్ జామ్ అయింది. ఈ రోడ్డుపై రాకపోకలు నిలిచి సందర్శకులేకాదు వివిధ ప్రాంతాలకు వెళ్తున్న సాధారణ ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పోలీసు ట్రాఫిక్‌ను నియంత్రణ చర్యలు చేపట్టగా ప్రభ బండ్లు జాతర రోడ్డువైపు వెళ్లాయి. రాకపోకలు యధాతదంగా కొనసాగాయి. బాహటంగా పార్టీల జెండాలతో వందలాది ప్రభ బండ్ల ప్రదర్శన కొనసాగినా ఎన్నికల విధులు నిర్వర్తించాల్సిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల బృందాలు పర్యటించి నియంత్రణ చర్యలు చేపట్టక పోవడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పార్టీల ప్రభ బండ్ల వద్ద కార్యకర్తల కోలాహలం ఉండడం చేత అధికారులు నియంత్రించలేని పరిస్థితి ఉన్నట్లు తెలుస్తుంది.

రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ ఉల్లంఘన బహాటంగానే ఉల్లంఘించినట్లు స్పష్టం కాగా అధికారులు ఏ రకమైన చర్యలు చేపడుతారనేది వేచి చూడాల్సి ఉంది.

ఒక్కో ప్రభ బండికి లక్షల కొద్ది ఖర్చు..!

కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ జాతరలో ఒక్కో ప్రభ బండికి ప్రదర్శనలకు లక్షల కొద్ది ఖర్చు చేసినట్లు కన్పిస్తుంది.ఈ ఎన్నికల నేపథ్యంలో ఒక అడుగు ముందుకేసి ప్రభ బండ్లను రంగు రంగులతో పార్టీల జెండాలు, విద్యుత్ కాంతులతో అలంకిరించారు. మహిళలతో కోలాట బృందాలను ఏర్పాటు చేసి సొంత ఊర్ల నుంచి జాతర ప్రాంగణం వరకు ప్రదర్శించారు. డీజే సౌండ్‌లు, పార్టీల నేతల జపం పలుకే పాటలతో జాతర మారుమ్రోగించేసి వినూత్నంగా బల ప్రదర్శన చేశారు. తమ పార్టీల ప్రభ బండ్ల వద్ద మహబూబాబాద్ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, తదితర బీజేపీ నాయకులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

నీటి లీకేజీలు అరికట్టడానికి అధికారులు చర్యలు చేపట్టాలి



- బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

నీటిలీకేజీలు అరికట్టడానికి చర్యలు చేపట్టాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలో వేసవిలో నీటిఎద్దడి ఎదుర్కోవడానికి చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమీషనర్ పాల్గొని సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ చివరి ప్రాంతం వరకు నీటి సరఫరా జరగాలని, ట్రయల్ అండ్ ఎర్రర్‌లో భాగంగా సమస్య పరిష్కరించాలని, కొత్త ప్రాంతాల్లో నీటి సరఫరాకు వాల్వ్‌ల బిగింపు జరగాలన్నారు. లీకేజీలు ఏర్పడడానికి కారణాలు ఏమిటని అడుగగా అందుకు అధికారులు బదులిస్తూ నీటి ఒత్తిడితో పాటు పాతలైన్లు, వివిధ అవసరాలకోసం రోడ్‌లు తవ్వడం వల్ల ప్రధానంగా ఏర్పడుతున్నాయని తెలిపారు. నీటి సరఫరాలో అవాంతరాలు ఏర్పడితే ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కమీషనర్ ఆదేశించారు.

బల్దియా వ్యాప్తం గా హన్మకొండ పరిధిలో 25, వరంగల్ పరిధిలో 25ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలో 50 చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. డివిజన్‌ల వారిగా తయారు చేసిన మైక్రోప్లాన్‌పై కమీషనర్ సమీక్ష నిర్వహించారు. బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్‌లలో నీటి సరఫరాపరంగా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దష్టిసారించాలని, చేతి పంపులు, బోర్ల మరమ్మతులకు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారిచే కొనసాగాలని, నగర వ్యాప్తంగా నీటి సరఫరా సమస్య గల ప్రాంతాల్లో నీటి సరఫరా సక్రమంగా జరిగేలాచర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా ట్రాక్టర్ల ద్వారా నీటిసరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు బీఎల్.శ్రీనివాసరావు, రాజయ్య, సంజయ్ కుమార్, శ్రీనివాస్, డిఈలు సారంగం, రవికుమార్, రవికిరణ్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల చీకటి ఒప్పందంతోనే భూ ఆక్రమణ

- ముఠాలకు అడ్డాగా పోలీసుస్టేషన్, రెవెన్యూ కార్యాలయాలు
- సర్వే నెం.601/2లోని అసైన్డ్‌భూమిని పీవోటీ కింద స్వాధీన పర్చుకోవాలి
- సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్



నవతెలంగాణ-నర్సంపేట

కాంగ్రెస్ నాయకులతో రియల్ ఎస్టేట్ ముఠా చీకటి ఒప్పందం చేసుకొని అసైన్డ్‌భూములను ఆక్రమిస్తున్నారని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హ న్మకొండ శ్రీధర్ అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పట్టణంలోని కాకతీయనగర్ శివారులోని సర్వే నెంబర్ 601/2 అసైన్డ్ భూమిని రియల్ ఎస్టేట్ ముఠా అధికారపార్టీకి చెందిన కొందరి నాయకులతో చీకటి ఒప్పందం చేసుకొని ఆక్రమించారని ఆరోపించారు. కిందటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో దర్జాగా ప్రభుత్వ భూములను ఆక్రమించారని, కాంగ్రెస్ పాలనలోనూ అదే పద్దతిలో కొనసాగిస్తున్నారన్నారు. రియల్‌ఎస్టేట్ ముఠా రెవెన్యూ, పోలీసు స్టేషన్‌లను అడ్డాగా చేసుకొని ఈ ఆక్రమణ లపర్వం కొనగిస్తున్నారని విమర్శించారు. పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా రెవెన్యూ అధికారులు ఆక్రమణకు గురైతున్న ప్రభుత్వ భూములను గాలికొదిలేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ భూ కబ్జాదారుల ఆగడాలకు అడ్డుకట్ట వేసే వారు ఎవరు లేక ప్రభుత్వ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎటువంటి అనుమతులు లేకుండా అమాయక ప్రజలకు ఎక్కువ ధరకు అమ్మకాలు చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారని తెలిపారు.

గతంలో 601/2 అసైన్డ్ భూమిని ఎన్నో దఫాలుగా అమ్మకం చేయడానికి ప్రయత్నించగా సీపీఐ (ఎం) అడ్డుకుందని గుర్తు చేశారు. సాగుచేయడం కోసమే నాడు ప్రభుత్వం అసైన్డ్ పట్టాలిచ్చిందిని, ఇతరులకు విక్రయించి వ్యాపారం చేయడం కోసంకాదన్నారు. పీవోటీ చట్టానికి విరుద్ధంగా ఓ అసైన్డ్ దారుడు 601/2 అసైన్డ్ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విక్రయించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటివల అసైన్డ్ భూముల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు పైపులు వేసి రోడ్లు వేస్తున్నారని రెవెన్యూ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోకపోవడం చోద్యంగా ఉందన్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పం దించి అసైన్డ్ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరా టాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలక్కోటి అనిల్ ఎండీ.ఫరీదా, వర్ధంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, బి.లక్ష్మి, యాకలక్ష్మి కొండి మల్లయ్య, నాగరాజు, అయిటిపాముల వెంకన్న తోటకూరి రజిత, తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లో కొనసాగుతున్న అక్రమ వెంచర్లు



- సెట్ బ్యాక్ లేకుండానే కట్టడాలు
- ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణం
- చోద్యం చూస్తున్న కార్పోరేషన్ అధికారులు
- చర్యలు తీసుకోవాలని ప్రజల ఆందోళన

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ పరిధిలోని విలీన గ్రామాల్లో అక్రమ వెంచర్ల నిర్వాహణ రోజురోజుకు మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతున్నాయి. సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, రియల్ వ్యాపారులు కుమ్మక్కై అక్రమ వెంచర్ల నిర్వాహణను కొన సాగిస్తున్న ట్లు ఆరోపణలు న్నప్పటికిసంబంధిత ఉన్నతాధికారులు పట్టింపులేనితనం ప్రదర్శించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కొంతమంది అధికారులు రియల్ వ్యాపారులతో చేతులుకలిపి ఏకంగా ప్రభుత్వ భూమి, ఎక్సాల్‌పట్టా, ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ వెంచర్లు నిర్వహిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ప్రధాన రహదారుల పక్కన నూతన భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెట్‌బ్యాక్ అయ్యినిర్మాణాలు చేపట్టాల్సి ఉన్నప్పటికి అవేమిపట్టించుకోకుండానే నూతన ఇండ్లనిర్మాణాలు చేపట్టడంలో అధికారుల చేతివాటం ఉందన్న విమర్శలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత కుడా, కార్పోరేషన్, ఐబి, రెవెన్యూ ఉన్నతాధికారులు ప్రభుత్వ భూములతో పాటు ఎఫ్‌టీఎల్ పరిధి, ప్రధాన రహదారులను ఆనుకోని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న యజమానులపై కొరడా ఝులిపించి చర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

భవన నిర్మాణదారులు నిబంధనలు పాటించండి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



భవన నిర్మాణదారులు నిబంధనలు పాటించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు. భవన నిర్మాణదారులు అనుమతుల జారీ కోసం దరఖాస్తులు చేసిన నేపథ్యంలో వాస్తవికతను మంగళవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని ఆకుతోట కన్వెన్షన్‌హాల్ ప్రాంతం ఉర్సుగుట్ట, వాల్‌మార్ట్ సమీపంలో ఓల్డ్ బీట్ బజార్ ప్రాం తాల్లో పర్యటించి భవనాలు నిర్మించే స్థలాలను పరిశీలించారు. నిబంధనలు పాటించిన నిర్మాణాలకు మాత్రమే అనుమతులు జారీ చేస్తామని, మునిసిపల్ చట్టం-2019 ప్రకారం ఎలాంటి డివియేషన్ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి, డాక్టర్ రాజేష్, టిపిఓలు సుష్మబషీర్, సానిటరీఇన్‌స్పెక్టర్ సంపత్ రెడ్డిలు పాల్గొన్నారు.

కొమ్మాల జాతరకు తరలిన గిరిజనులు

నవతెలంగాణ-పర్వతగిరి



హోలీ పండుగను పురస్కరించుకుని మండలంలోని గీసుకొండలో ప్రారంభమైన కొమ్మాల జాతర అంగరంగ వైభ వంగా కనులవిందుగా జరిగే జాతరకు మంగళవారం మండలం నుండి ఆయా తండాలు, గ్రామాల గిరి జనులు, కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు.మండలం లోని దౌలత్‌నగర్ గ్రామ శివారు టుక్యా తండా నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున రథం బయలుదేరి వెళ్ళింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, కత్తుల వెంకన్న, యాకోబు, తారాచంద్, జనార్ధన్, భాస్కర్, డాక్టర్ కుమారస్వామి, కత్తుల ఐలయ్య, కొ మురయ్య, పోకుల శంకర్, శ్రీశైలం, సురేందర్, కోల రమేష్, శివకుమార్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఆరుగాలం కష్టించి పంటలు పండించే కౌలు రైతులకు న్యాయం చేయాలని, అలాగే గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు మాదాసి యాకూబ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రం లోని మారీ సంస్థ లో నేడు ఉదయం 11గంటలకు కౌలు రైతుల మండల సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు జిల్లా అధ్యక్షుడు ఈసంపెల్లి బాబు ముఖ్య అతిథిగా హాజరతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల కౌలు రైతులు, ప్రజా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు జిల్లా రమేష్, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్య దర్శి పాడేటిదయాకర్ పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ పోలీసు స్టేషన్ పరిధి హన్మకొండ వినాయక నగర్‌కు చెందిన వివాహిత సోమవారం అదృశ్యమైనట్లు కేయూ పోలీసుస్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ రాజు కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... హన్మకొండ వినాయక నగర్‌కు చెందిన మేకల రాము భార్య లక్ష్మీ (34) గతకొంత కాలంగా మానసిక పరిస్థితి బాగ లేదు. ఈ క్రమంలో సోమ వారం రాత్రి ఇంట్లో ఎవరికి చెప్ప కుండా బయటకు వెళ్లినట్లు బాధితురాలి మామ మేకల మల్ల య్య ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ కుమార్ తెలిపారు.

రక్తదానం సామాజిక సేవా : కేయూ వైస్ ఛాన్సలర్ టీ.రమేష్



నవతెలంగాణ-సుబేదారి

రక్తదానం చేయడం ఒక సామజిక సేవాకార్యక్రమంగా భావించి రక్తదానానికి యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో రక్తదాన శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరం ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసిశారు. ఈ సందర్భంగా వీసీ రమేష్ మాట్లాడుతూ రక్తదానం రక్తదానం చేసేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి తలసీమియా బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్ట్స్అండ్సైన్స్ కాలేజీప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ రక్తదానంతో ఆపదలో ఉన్నవారికి పునర్జన్మ ఇవ్వొచ్చన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేయడం గొప్ప విషయం అన్నారు. తలసేమియా పేషెంట్లకు అనునిత్యం చాలా రక్తం అవసరమని వారికోసం విద్యార్థులు రక్తదాన చేయడం అభినందనీయం అని పేర్కొంటూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం కర్తవ్యంగా భావించాలని అన్నారు. వేసవి కాలంలో రక్తదాతలు ముందుకు రావాలని కోరారు. ఈ రక్త దాన శిబిరంలో కేయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్, కళాశాల పిఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ అంజన్‌రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ సంజీవ, 80 మంది విద్యార్థిని, విద్యార్థులు రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా పాలకవర్గ సభ్యులు ఈవీ.శ్రీనివాస్‌రావు, డాక్టర్ మాగంటి శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, బిళ్ల రమణారెడ్డి, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ శేషు, డాక్టర్ హరి కుమార్, కనకయ్య, సురేష్, డాక్టర్ నాగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేనేతకు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి

- కులవృత్తిని నమ్ముకున్న చేనేత కార్మికులను ఆదుకుంటాం
- సీఎం దృష్టికి తీసుకెళ్లి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తా
- అవినీతికి తావులేకుండా గ్యారెంటీ పథకాల అమలు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-శాయంపేట

చేనేత కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న చేనేత కార్మికులను ప్రభుత్వపరంగా ఆదుకుంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చేనేత సొసైటీని ఎమ్మెల్యే జీ ఎస్ ఆర్ సందర్శించి చేనేత సొసైటీ పాలకవర్గ సభ్యులు, కార్మికులతో కలిసి గోడౌన్‌లో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చడంతో అన్ని రంగాలు దివాలా తీసాయన్నారు. జిల్లాలోనే అతిపెద్ద శాయంపేట చేనేత సొసైటీలో గతంలో 100 మంది కార్మికులు పనిచేసేవారని, కానీ నేడు జీవనోపాధి లేక ప్రస్తుతం 20 మంది కార్మికులు మాత్రమే పనిచేస్తున్నారని పాలకవర్గ సభ్యులు వివరించారు. చేనేత కార్మికుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకెళ్లి కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించి చేనేతకు పూర్వ వైభవం తీసుకు వస్తానని భరోసాఇచ్చారు. సొసైటీలో నిల్వఉన్న వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని, బకా యిలు ఉన్న రూ.20 లక్షల నిధులు ప్రభుత్వం నుండి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. సొసైటీ అభివృద్ధి చెందే దిశగా తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఇల్లు లేని నిరుపేద కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరుగ్యారెంటీ పథకాల్లో అధికారం చేపట్టిన 100 రోజుల్లోపే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ జీరో బిల్లులు, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు లాంటి ఐదు పథకాలను అమలు చేశామని, పార్లమెంటు ఎన్నికలు పూర్తయ్యాక మిగిలిన గ్యారంటీ పథకాన్ని అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడకుండా నిస్వార్థంగా పేదవారికే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలందరూ పార్టీలకతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

పాలకుడిలా కాకుండా సేవకుడిలా పనిచేస్తానని, శాయంపేటకు రూ.30లక్షలతో అతిత్వరలో అంబులెన్స్ అందజేస్తానని, వానకాలం పంటల కొరకు చెరువులు మరమ్మతు చేయిస్తానన్నారు. అనంతరం శాయంపేట బస్టాండ్ కూడలిలో 100 రోజుల పాలనను పురస్కరించుకొని ఎమ్మెల్యే కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, డైరెక్టర్లు బూర లక్ష్మీనారాయణ, దిడ్డి ప్రభాకర్, రంగు ఆనందం, మెండు సమ్మక్క, బాసాని పద్మలు కాంగ్రెస్‌లో చేరగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మండల అధికార ప్రతినిధి చిందం రవి, మాజీ జెడ్పీటీసీ చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, నాయకులు కొమ్ముల భాస్కర్, చింతల రవిపాల్, సాదునాగరాజు, మార్కండేయ, డిటిరెడ్డి, కట్టయ్య, రాజు,రాజేందర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

వేసవి కాలం దష్ట్యా నగరంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో తాగునీటి సరఫరాపై సమ్మర్ యాక్షన్ ప్లాన్, వార్షిక నిర్వహణపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా తగినచర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరా నిర్వహణకు సంబంధించి మెయింటెనెన్స్ మెటీరియల్స్, సిబ్బందిని అన్నివేళలా అప్రమత్తం ఉండాలన్నారు. అదేవిధంగా హనుమకొండ, కాజీపేట ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలని ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైనచోట ట్యాంకర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వేసవికాలం దష్ట్యా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాగునీటి సరఫరా కి సంబంధించి ఎప్పటికప్పుడు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ సప్లై ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు కె. రాజయ్య, శ్రీనివాస్, డీఈలు సంతోష్, రవికుమార్, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్-1 ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-1 ఉచితశిక్షణ అందిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో మైనారిటీ సం క్షేమ శాఖ హనుమకొండ జిల్లా నుండి అర్హులైన 100 మంది మైనార్టీ అభ్యర్థుల నుండి గ్రూప్-1 సర్వీసెస్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఏప్రిల్ 9 వరకు దరఖాస్తు గడువును పొడిగించినట్లు తెలిపారు. 45 రోజులు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా ఉచితశిక్షణ అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం, హనుమకొండ జిల్లాకలెక్టర్ కాంప్లెక్స్ 2వ ఫ్లోర్ ఎస్ 9, సుబేదారి, హనుమ కొండలో సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 7330990322. సంప్రదించాలని కోరారు.

ఇళ్లు కేటాయించాలని నిర్వాసితుల వినతి

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట నుండి ఆత్మకూరు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని నిర్వాసితులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు విన్నవించుకున్నారు. మంగళవారం ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ ఇంటి వద్ద ఉన్న ఎమ్మెల్యేను నిర్వాసితులు శాలువాతో సత్కరించి తమ సమస్యను విన్నవించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే నియోజకవర్గానికి 3500 ఇండ్లు ప్రభుత్వం కేటాయించిందని, రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారిని గుర్తించి మొట్టమొదటి ప్రాధాన్యత నిచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల లో భాగంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఎన్నికల కోడ్ ముగిశాక ఇండ్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో నిర్వాసితులు ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, అధికార ప్రతినిధి చిందం రవి, నిర్వాసితులు పరిమల్ల కుమారస్వామి, బాసాని వెంకటపతి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సరియైన వేతనం అందించాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఉపాధి కూలీలకు సరైన వేతనం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, జిల్లా కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప అన్నారు. మంగళశారం వారు ఉపాధి కూలీల స్థితిగతులను తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కొద్దిగొప్పో, ఉపాధి దొరుకుతుంది అంటే అది ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంటులో వామపక్షాల కషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకం వల్లనే అన్నారు. ఈ పథకాన్ని కూడా ఎత్తివేయాలని, బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని కూలీలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకానికి బడ్జెట్ తగ్గించారన్నారు. ఉపాధిహామీపథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారని ప్రతి కుటుంబానికి 100రోజుల పని దినాలను 200 రోజులకు పెంచి, రోజువారి కూలీ రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షురాలు ధూంపేట అరుణ, కార్యదర్శి అంబాల మమత, మాటూరి ప్రభులత, రాజ్ కుమార్, తూర్పాటి శ్రీనులు పాల్గొన్నారు.

నీటిఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నాం

నవతెలంగాణ-కమలాపూర్



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కమలాపూర్ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో గుండె బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో చెరువు సమీపంలో గల స్మశాన వాటిక వద్ద ఉన్నటువంటి బోర్ శిథిలావస్థకు చేరుకున్న విషయాన్ని తెలుసుకొని నూతన మోటర్‌ను బిగించి నీటి సమస్యను తీర్చే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

గ్రామంలో వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని ఎలాంటి కష్టాలు రాకుండా ప్రజలకు సేవలు అందించాలని సిబ్బందిని ఎంపిడిఓ గుండె బాబు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా : రేవూరి

నవతెలంగాణ-ఆత్మకూరు

కష్టసుఖాల్లో ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనను చూసి ఆకర్శితులై మండలంలోని పెద్దాపూర్, ఆత్మకూర్, కటాక్షపూర్, చౌళ్ళపల్లి , హౌజుబుజుర్గ్ , గుడెప్పహడ్, అక్కంపేట, నీరు కుళ్ల, మండలంలోని 16 గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంగళవారం మండలంలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో భారీగా చేరగా వారికి ఎమ్మెల్యే రేవూరి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలు ఆహ్వానించారు.

ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను వందరోజుల్లో అమలుచేసి దేశచరిత్రలో ఒక సంచలనం సృష్టించిందన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వం అని రాష్ట్ర ప్రజలకు విశ్వాసం ఏర్పడిందని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిదంన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలుఅందేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ బీజేపీలకు చోటు లేకుండా చేయాలని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ, సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, ఎంపీటీసీలు బొమ్మగాని భాగ్య రవిందర్, మాజీ సర్పంచ్‌లు కంచ రవికుమార్, పర్వతగిరి రాజు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మండల మైనార్టీ ప్రెసిడెంట్ ఎండి.ఖాజా, ఎఎంసి డైరెక్టర్ జైపాల్‌రెడ్డి ,మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, అలువాల రవి, ఆయా గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి



నవతెలంగాణ-సుబేదారి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని అన్నీ జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై వీడియో కాన్ఫరెన్సను నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే చర్యలు చేపట్టి వాటిని పరిష్కరించాలని అన్నారు. గన్నీ సంచులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో సీఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. ప్రణాళికతో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో ఏప్రిల్ ఒకటిన ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిగతాచోట్ల ఏప్రిల్ 10న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కావాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించి అందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ జిల్లా నుండి కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, డీఆర్డీవో నాగ పద్మజ, జిల్లా సివిల్‌సప్లై అధికారి వసంతలక్ష్మి, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, అగ్రికల్చర్ జేడీ రవీందర్‌సింగ్, జిల్లా సహకార శాఖ అధికారి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లే కుండా చర్యలు చేపట్టండి

వేసవి కాలం దష్ట్యా రాష్ట్రంలో ఎక్కడ కూడా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతికుమారి అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్త కుండా తాగునీటి సరఫరాపై కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు ప్రతిరోజు సమీక్ష నిర్వహించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎక్కడ కూడా తాగు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, కమిషనర్ అశ్వినితానాజీవాకడే, అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శు క్లా, వాటర్ సప్లై ఎస్ఈ ప్రదీప్ చంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరికలు : ఇందిర

నవతెలంగాణ-ధర్మసాగర్

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అభివద్దిని చూసి పార్టీలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అనేకమంది పార్టీలో చేయడం జరుగుతుందని సింగపురం ఇందిరా అన్నారు. మంగళవారం మండలంలోని నారాయణగిరి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ భర్త వల్లపు రెడ్డి రమణారెడ్డి, అదేగ్రామానికి చెందిన మాజీ సర్పంచి గొట్టముక్కల వెంకట్రాజ్యం, నాయకులు వల్లపు రెడ్డి రణధీర్ రెడ్డి, భుక్య మంజు, భూక్య రవి, జీవన్ లాల్, గూగులోతు హాలియా, గొట్టేముక్కల శంకర్,కార్యకర్తలు దేవయ్య,వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి,కనకయ్య,మధుకర్,దాసరి కనకయ్య,మండల రవి,పుట్ట కుమార్, పసునూరి కుమారస్వామి,గుగులోతు బిక్షపతి,వక్కల రవి,రాములు, రాజయ్య మండల పార్టీ అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పిసిసి సభ్యులు సింగపురం ఇందిర సమక్షంలో పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలన, అనేక సంక్షేమ పథకాలను ప్రజలందరూ గమనిస్తూ, వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూస్తూ ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో రోజురోజు చేస్తున్నారన్నారు.



ప్రజలకు వారు చేసిన వాగ్దానాలు నెరవేర్చక వారి స్వలాభం కోసం అనేక మోసాలకు పాల్పడి చివరికి ఊసలు లెక్కపెట్టే స్థాయికి దిగజారారని అన్నారు. ప్రజా ప్రతినిధులు మొదలుకొని కార్యకర్తలు వారి మాయమాటల్లో పడి మోసపోయామని తెలుసుకొని భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లేనిన్, గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

నవతెలంగాణ-సుబేదారి



లోక్ సభ ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగ్ అధికారుల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాలులో వివిధ శాఖల అధికారులతో రాండమైజేషన్ ప్రక్రియపై మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది కేటాయింపు వివరాలతో పాటు, వారికి మొదటి దశ శిక్షణ కార్యక్రమం పై చర్చించారు. ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని మార్చి 31, ఏప్రిల్ 1,2 తేదీల్లో హనుమకొండలోని కేడీసీలో, పరకాల లోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, డీఆర్వో వైవి.గణేష్, ఎన్ఐసి డిఐఓ విజయ్ కుమార్, సిపిఓ సత్యనారాయణరెడ్డి, డిఐఈఓ గోపాల్, ఈడియం శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ సురేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థి స్రవంతికి డీఈవో అభినందన

నవతెలంగాణ-వేలేరు



జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైన కేజీబీవీ వేలేరు విద్యార్థి స్రవంతిని హన్మకొండ డీఈఓ అబ్దులహై మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఓ శ్రవంతి మాట్లాడుతూ ఈనెల 29 నుంచి మహారాష్ట్రలో జరిగే 36వ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్‌సబ్‌జూనియర్ పోటీలలో పాల్గొననున్నదని తెలిపారు. ఈనెల 14,15,16వ తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలోని నేరేడుపల్లి కేజీబీవీ గ్రౌండ్స్‌లో జరిగిన పోటీల్లో జిల్లా తరఫున ఆడి అత్యంత ప్రతిభ కనబరిచిన స్రవంతిని డీఈవో అబ్దుల్‌హై, జిఇసిఓ సునీతలు తమకార్యాలయంలో అభినందించారన్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు కిరణ్మయిని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

యువకునిపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



యువతి పేరుతో మెసేజ్ పంపి ఇంటికి పిలిచి దాడిచేసిన వారిని అరె స్టుచేసి శిక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం దాడికి గురైన యువకుడిని హనుమకొండలోని కళ్యాణి హాస్పిటల్‌లో తిరుపతి పరామర్శించారు. తొర్రూరు మండలం చర్లపాలెంకు చెందిన డి.ప్రకాష్ హనుమకొండ లోని ప్రై వేటు కాలేజీలో చదువుతున్న సందర్భంగా నర్సంపేటకు చెందిన యువతితో పరిచయం ఏర్పడిందన్నారు. ఐదునెలల క్రితం యువతి తండ్రి నర్సంపేట పో లీస్ స్టేషన్‌లో యువకుడిపై ఫిర్యాదుచేయగా పోలీసులు యువకుడిని పిలిపిం చి కౌన్సిలింగ్ ఇవ్వడంతో అప్పటినుంచి వారు దూరంగా ఉన్నారు. యువతి తండ్రి కందికొండ శ్రీనివాస్‌కు కూతురుపై అనుమానంరాగా ఆమె సెల్‌ఫోన్ నుంచి ఇంటికి రావాలని ప్రకాష్‌కి మెసేజ్ పంపగా అది నమ్మిన ఆయన వాళ్ళ ఇంటికి వెళ్లడంతో అప్పటికే ప్రణాళికతో ఉన్న యువతి తండ్రి తో పాటు అతని అనుచరులు యువకుడిని తీవ్రంగా కొట్టి గాయపరిచారని, యువకుడిని ఇం టికి పిలిపించి చిత్రహింసలు పెట్టి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చే యాలని, కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన : ఆర్డీవో

నవతెలంగాణ-కమలాపూర్



పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఉప్పల్, కమలాపూర్ పోలింగ్‌స్టేషన్‌లను హుజురాబాద్ ఆర్డీవో రమేష్ పరిశీలించారు. మంగళవారం మండలంలోని ఉప్పల్, కమలా పూర్ గ్రామాల్లో హుజురాబాద్ ఆర్డీవో రమేష్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పోలింగ్‌స్టేషన్‌లను తహశీల్దార్ మాధవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా పోలీస్ స్టేషన్లో సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ అశోక్ రెడ్డి, వీఆర్ఏ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరను కలిసిన మాజీ సర్పంచ్‌లు

నవతెలంగాణ-లింగాలఘనపురం



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిరను మంగళవారం మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్‌లు కేమిడి సాయిమల్లయ్య, సాధం విజయమనోహర్, జిల్లా కార్యదర్శి బిట్ల బాబులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు శ్రీ లత రెడ్డి రాజారవీందర్ రెడ్డి, నాయకులు బిట్ల ఉప్పలయ్య, పడిదే రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

మాజీ సీఎంను కలిసిన కడియం కావ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



వరంగల్ పార్లమెంటు లోక్‌సభ ఎంపి అభ్యర్థి కడియం కావ్య మంగళవారం మాజీ సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో వరంగల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఘన విజయంతో తిరిగి రావాలని సీఎం అభినందిచినట్లు పేర్కొన్నారు.

పది పరీక్షలకు 99.90 శాతం హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 41 పరీక్షా కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన పదవ తరగతి పరీక్షలకు 99.90 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము ఒక ప్రకటనలో తెలిపారు. 6698 మంది విద్యార్థులకు గాను 7గురు గైర్హాజరైనట్లు, 6691 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు పేర్కొన్నారు. కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లో ఏర్పాటు చేసిన అరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు, ప్రత్యేక తనిఖీ బృందాలు 8 పరీక్షా కేంద్రాలను సందర్శించినట్లు వివరించారు. ఐదవ రోజు నిర్వహించిన భౌతిక, రసాయన శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు పేర్కొన్నారు.



ఓబీసీ మండలాధ్యక్షులుగా రమేష్

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల ఓబీసీ అధ్యక్షులుగా మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందిన బండ రమేష్ కురుమని నియమించి టీపీసీసీ ప్రధానకార్యదర్శి, స్టేషన్‌ఘణపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారుర. నూతన అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓబీసీ మండల భాద్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తనకు సహకరించిన ప్రతి ఒకరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ రెడ్డి, యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిసర దిలీప్ రెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, లింగాల ఘణపురం మండల ఇంచార్జ్ బూడిద సదానందం, సీనియర్ నాయకులు బిట్ల బాబు, నీలం మోహన్, దామెర నాగరాజు, జీడికల్ దేవస్థానం చైర్మన్ మూర్తి మాజీ సర్పంచ్ విజయమనోహర్, కుందారం ఎంపిటీసి రజిత ఉపేందర్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, యూత్ అధ్యక్షులు చిటకోరు సంపత్, మండల మహిళ అధ్యక్షులు శ్రీలత రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరాయి రాజు, గ్రామాధ్యక్షులు బత్తిని అశోక్, రాజా రవీందర్ రెడ్డి, దీకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సేవాదళ్ ఇంచార్జీగా అశోక్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ ఇంచార్జీగా నియోజకవర్గ పరిధి రఘునాథపల్లి మండలం జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన సీనియర్ నేత అశోక్ నేతను నియమిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర నేత ఉపేందర్, జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిరా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన వివరిస్తూ పార్టీని మరింత బలపేతం చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు పథకాలను అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందని తెలిపారు. తన నియమానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి, మండలాధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.



పార్లమెంట్ ఎన్నికలకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సిబ్బంది ఎంపిక ప్రక్రియ ర్యాండమైజేషన్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం చేపట్టారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌లతో కలిసి పిఓలు, ఏపిఓలు, ఇతర పోలింగ్ అధికారులను, పోలింగ్ కేంద్రాలకు తగినట్లుగా గుర్తిస్తూ అదనంగా రిజర్వ్‌లో సిబ్బంది కేటాయింపులు చేపట్టారు. ఈ ప్రక్రియలో మొత్తం 2945 సిబ్బందిని తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, సిపిఓ ఇస్మాయిల్, డిఐఓఎన్ ఐసి జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్, ఈడిఎమ్ దుర్గారావు, ఏఓ రవీందర్, ఎన్నికల సెక్షన్ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట

అనారోగ్యంతో మృతి చెందిన తులసి కృష్ణవేణి కుటుంబాన్ని టీఎస్ యూటీఎఫ్ సభ్యులు పరామర్శించారు. మంగళవారం టీఎస్ యూటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్ రావు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కన్వీనర్ జి.కృష్ణ, టీఎస్ యూటీఎఫ్ బచ్చన్నపేట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణ మూర్తి, జి.కనకయ్య, టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు గొట్టె కనకయ్య, శ్రీధర్ యాదగిరి, లలిత, కవిత, సులోచన, శేఖర్, నిరంజని, శ్రీదేవి, లక్ష్మి నరసమ్మ, అన్నపూర్ణ, శరత్కల అంత్యక్రియలకు హాజరయ్యారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- సీఎంఆర్ లక్ష్యాలను సాధిస్తాం
- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తక్షణమే మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, సిఎంఆర్ రైస్ లక్ష్యాలు, వేసవిలో త్రాగునీరు ప్రణాళిక వంటి అంశాలపై జిల్లా కలెక్టర్‌లు సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన సిఎంఆర్ లక్ష్యాలను సాధిస్తామన్నారు. జిల్లాలో 2 లక్షల మెట్రిక్ ధాన్యం అంచనాతో 200 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని, ముందుగా మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ, ధాన్యం రాకను పరిగణనలోకి తీసుకుని అవసరాలకు తగినట్లుగా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని,సెంటర్ నిర్వాహకులకు శిక్షణ ఇస్తామన్నారు. ధాన్యం కొనుగోలుకు కేంద్రాలలో సామగ్రి కొరత లేదన్నారు. త్రాగునీటి కొరత రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించామని, బోర్లు, హాండ్ పంప్స్ మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, డిఆర్‌డిఓ మొగులప్ప, పౌరసరఫరాల అధికారి రోజా రాణి, సివిల్ సప్లయ్స్ జిల్లా మేనేజర్ ప్రసాద్, పంచాయతీ అధికారి రంగాచారి, ఏవో వినోద్ కుమార్ పాల్గొన్నారు.



ఎన్నికల నియమావళి అమలు చేయాలి

- ఆర్డీఓ డీఎస్ వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి డీఎస్ వెంకన్న అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారికి ఏప్రిల్ 15వరకు అవకాశం ఉందని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో డివిజన్ పరిధిలో 44 సమస్యాత్మక పోలింగ్ బూతులను గుర్తించినట్లు పేర్కొన్నారు. అంగవైకల్యం కలిగిన వారికి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ భీంశర్మ, సీఐ ముస్క రాజు, ఎస్సై నాగరాజు, వినయ్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వేముల భాస్కర్ మృతి చెందగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మృతుడి అంత్యక్రియలకు గుర్రపు రమేష్, ద్వారా అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు. బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, బొమ్మన రసింహులు, కైసర్, సుభాష్, నాగరాజు, సత్యనారాయణ, పాండు తదితరులు పాల్గొన్నారు.



డస్ట్‌ను తరలించే వాహనాలపై చర్యలేవి..?



- పెద్దపెల్లి టు కోదాడకు వేయి లారీల రాకపోకలు

నవతెలంగాణ-మరిపెడ

ఈ వాహనాలకు పర్మిషన్లు ఉన్నాయో లేవో.. తెలియదు కానీ రోజు నిత్యం వేలాది వాహనాల ద్వారా డస్టును తరలిస్తూ వాహనదారుల కంట్లో దుమ్ము కొడుతున్న వైనం నెలకొంది. మహబూబాద్ జిల్లా వయ తొర్రూర్, దంతాలపల్లి మరిపెడ (బంగ్లా) మీదిగా కరీంనగర్ టూ ఖమ్మం 563 జాతీయ రహదారిపై రోజు వేలాది వాహనాలు నిత్యం నడుస్తూ ఉంటాయి. పెద్దపల్లి నుండి కోదాడ వరకు వేలాది లారీలల్లో క్రషర్ , రెడ్ మిక్స్ ప్లాంట్ నుండి తరలిస్తున్న డస్టు వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తుందని మరిపెడ పట్టణానికి చెందిన పలువురు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మరిపెడ పట్టణం గుండా వెళుతున్న డస్ట్ టిప్పర్‌తో పలువురు వ్యాపారస్తులను సైతం ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఎండా కాలం కావడంతో స్పీడ్‌గా వెళుతున్న డస్ట్ లారీలు గాలికి దుమ్ము ధూళి రోడ్లపై వెళుతున్న సమయంలో వాహనాలు ప్రమాదానికి గురైపరిస్థితి ఉందని వారు ఆపోతున్నారు.ఇక్కడి నుంచి వెళుతున్న వాహనాలు ఖమ్మం రూరల్ ప్రాంతంలో ఆరెంపుల దగ్గర వే బ్రిడ్జి వేసుకొని కోదాడకు ఓ కంపెనీకి తరలిస్తున్నట్లు సమా చారం. ఇంత జరుగుతున్న మైనింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటో పలువురు ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డస్ట్‌తో వెళుతున్న లారీలపై కవరు చుట్టుకొని వెళ్లాలని పలువురు వ్యాపారస్తులు వాహనదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

డస్ట్ లారీలపై చర్యలు తీసుకోవాలి : వాహనాదారుడు, మామిడాల మునీష్



బంగ్లా నుండి ఖమ్మం వైఫ్ రోజు వేలాదిగా తల్లి వెళుతున్న డస్టు లారీలపై చర్యలు తీసుకోవాలని వాహనదారుడు మామిడాల మునేష్ ప్రభుత్వాన్ని కోరారు. నేను ఇటీవల కాలంలో ఖమ్మం వెళుతుండగా ఒకదాని వెంట మరొకటి టిప్పర్ వాహనాలు రావడంతో దుమ్ము దూళి గాలికి లేచిదని ఎలిమెంట్ పెట్టుకున్న కంట్లో దుమ్ము కొట్టిందని దీంతో చాలా ఇబ్బందులకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వాహనాలు అనుమతి ఉన్నాయో లేవో తెలియదు కానీ వాహనాదారునికి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన కోరారు. డస్ట్ లారీలపై కవర్‌తో చుట్టుకొని వెళ్లాలని డిమాండ్ చేశారు.

క్రషర్ లారీల రాకపోకలతో బిజినెస్‌కు ఇబ్బంది : తణికిచర్ల శ్రీనివాస్, వ్యాపారి



గత అనేక సంవత్సరాలుగా మరిపెడ (బంగ్లా)లో ఇడ్లీ బండి నడుపుకుంటూ జీవిస్తున్నాం అన్నారు. కానీ గత నెల రోజుల నుండి క్రషర్ లారీలు రోజు వేలాదిగా ఈ రోడ్డు గుండా వెళుతున్నాయని, దాంట్లో ఉన్న డస్టుతో టిఫిన్‌కి వచ్చినవారు ఇబ్బంది పడుతున్నారని అంతేగాక మా ముందు వెళ్తున్న వాహనాలు ఉక్కురు బిక్కిరికే గురైనట్లు ఆయన పేర్కొన్నారు. క్రషర్ లారీలపై కవరు చుట్టుకొని తీసుకెళ్లాలని తోటి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

కార్యకర్తలు, నాయకుల అంగీకారంతోనే చేరికలు

- బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-గూడూరు



కాంగ్రెస్ పార్టీ స్థానిక కార్యకర్తల నాయకుల అంగీకారంతోనే పార్టీలో చేరికలు ఉంటాయని, కాంగ్రెస్ పార్టీలో వర్గాలు లేవని అందరం కలిసి ఎంపీ అభ్యర్థి బలరాం నాయకులు భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకుల అభిప్రాయాలను సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా నాప్రమేయం లేకుండా డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ప్రమేయం లేకుండా చేర్పించుకోవద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించినట్లు గుర్తు చేశారు. పార్టీలో చేరాలంటే స్థానికంగా ఉండే నాయకులు కార్యకర్తలు వారి యొక్క అభిప్రాయం మేరకే చేరికలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎవరైనా సరే పార్టీలో ఉంటూ పార్టీకి ద్రోహం చేసే కార్యకలాపాలు చేపడితే వాటిపైన కఠిన చర్యలు తప్పు అని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నా గెలుపు కోసం నాకోసం కష్టపడి గెలిపించిన ప్రతి కార్యకర్తను నాయకుల్ని నా గుండెల్లో పెట్టి చూసుకుంటానని అన్నారు. ఎంత పెద్ద లీడర్ అయినా సరే పార్టీకి వెన్నుపోటు చర్యలు చేస్తే వారిని సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. గ్రూప్ రాజకీయాలు చేస్తే మాత్రం ఊరుకోనని మనకంటూ ఉన్న ఏకైక వర్గం కాంగ్రెస్ అన్నారు. అంతకుముందు మండలంలోని దుబ్బగూడం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో 150 మంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాధవ్ పెద్ది రమేష్ చందర్ రెడ్డి, మాధవ్ పెద్ది ప్రదీప్ రెడ్డిలు, స్థానిక నాయకులు బొల్లి కొండ మధు, శ్రీపాల్ రెడ్డి, వాంకుడోత్ కొమ్మాలు, చంటి స్వామి, అర్రెం వీరస్వామి, వివిధ గ్రామాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా అటవీశాఖ అధికారి

నవతెలంగాణ-గూడూరు

అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను, ప్లాంటేషన్స్, నర్సరీలను మంగళవారం మహబూబాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి బత్తుల విశాల్ పరిశీలించారు. మొదట అపరాజపల్లి సెక్షన్‌లోని రెండు ప్లాంటేషన్లను, అపరాజపల్లి సెక్షన్ పరిధిలో నిర్మించిన వాచ్ టవర్‌ను, ఎండాకాలంలో అడవి జంతువుల సంరక్షణ కోసం గడ్డి పెంపకాన్ని, దామర వంచే సెక్షన్ పరిధిలోని చక్రు తండా సమీపంలోనే నర్సరీ, మరిమిట్ట సెక్షన్ పరిధిలోనినర్సరీని, గుంజేడు సెక్షన్ పరిధిలోని ప్లాంటేషన్లను, భీముని పాదం వద్ద పర్యటకుల కోసం అటవీశాఖ ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన పలు అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అటవీ పర్యవేక్షణలో ఉద్యోగులు బాధ్యతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు అటవీ శాఖ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, భూపతి పేట డిప్యూటీ రేంజర్ శ్రీనివాస్ రెడ్డి, సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు అటవీశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో పేకాట స్థావరాలపై దాడి నిర్వహించి నలుగురి అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రామన్నగూడెం శివారులోని వ్యవసాయ పొలాల మధ్యలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి బోళ్ళ రమేష్, గాని సోమయ్య, వేణు, వీరస్వామి, కన్నెబోయిన రామ్మూర్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని, మల్లయ్య, ఉస్మాన్, సోమయ్య కుమార్‌లు తప్పించుకొని పోయారని, వారి వద్ద రూ.5,750 నగదు, ఐదు సెల్ ఫోన్లు, ఎనిమిది బైక్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.



నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాక

నవతెలంగాణ-గార్ల



మండలంలోని గోపాలపురం గ్రామంలో నేడు బొడ్రాయి ప్రతిష్ఠ,వివిధ ఆలయాలలో ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన మహెూత్సవానికి తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ,సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎంపి పోరిక బలరాం నాయక్ లు హాజరుకానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో నాభి శీల ప్రతిష్ఠాపన,అంజనేయ స్వామి, ముత్యాలమ్మ, లక్ష్మీ తిరుపతమ్మ ఆలయాలలో ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన మహెూత్సవాలకు హజరు కానున్నట్లు తెలిపారు.

వేసవిలో జాగ్రతలు పాటిద్దాం : డీఎంహెచ్ఓ కళావతి బాయ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్నందున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు. సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలన్నారు. వేసవిలో వచ్చే వ్యాధులపై పర్యవేక్షణకు ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

ప్రభుత్వం కార్మిక పాలసీ ప్రకటించాలి

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్రంలో ఉత్పత్తిని పెంచి సంపదను సృష్టిస్తున్న కోటి మందికి పైగా ఉన్న కార్మిక వర్గం పట్ల రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని బహిర్గతం చేస్తూ కార్మిక పాలసీని ప్రకటించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కోరారు. మంగళవారం స్థానిక జగన్నాథం భవనంలో సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చి వంద రోజులు దాటిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హామీలకు కట్టుబడి కార్మికరంగ సమస్యలకు పరిష్కారానికి పూనుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఫిక్కీ, చాంబర్ ఆఫ్ కామర్స్ వంటి యాజమాన్య సంస్థలతో చర్చలు జరుపుతూ వాణిజ్య, వ్యాపార సంస్థలకు పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించారని, పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా రాయితీలు ఇస్తామని, పరిశ్రమలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పెట్టుకోవచ్చని తెలిపారే కానీ శ్రామికుల జీవన ప్రమాణాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందని ప్రకటించకపోవడం సమంజసంగా లేదన్నారు. 73 రంగాలకు జీవోలు జారీ చేసి గెజిట్ ఇచ్చారని కానీ 15 సంవత్సరాల క్రితం బేసిక్‌లకు 1768 విడిఏ పాయింట్లకు ఆయా షెడ్యూల్డ్ ఎంప్లాయిస్ జీఓలకు వర్తించే రేట్ల ప్రకారం కొత్త బేసిక్ నిర్ణయించి, ప్రస్తుతం పొందే వేతనానికి కొత్త డిఏ పాయింట్లు కలిపారని దీనివల్ల పెరిగిన వేతనం శూన్యమని తెలిపారు. కార్మికుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు బీఆర్ఎస్ చవిచూసిన నష్టాన్ని బేరీజు వేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగించాలని కోరారు. విద్య, వైద్యం, మున్సిపల్, స్థానిక సంస్థలు, రవాణా తదితర రంగాల్లో సేవలు చేస్తున్న కార్మికులందరు సమస్యలతో సతమతమవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సమస్యలపై కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని ఆయన కోరారు. కార్మిక పాలసీ ప్రకటించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ తరఫున ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర సీనియర్ నాయకులు పి.రాజారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రమ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా ఆఫీస్ బేరర్స్ సమ్మెట రాజమౌళి, కందునూరి శ్రీనివాస్, కుమ్మరికుంట్ల నాగన్న, పోతుగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మానుకోట మున్సిపల్ వైస్ చైర్మన్‌గా మారినేని వెంకన్న

- పార్టీలకతీతంగా చెయ్యెత్తిన కౌన్సిలర్లు
- భద్రత మధ్య ఎన్నిక - ప్రశంసలు

నవతెలంగాణ-మహబూబాబాద్




అత్యంతం ఉత్కంఠ, ఉద్రిక్తత, పోలీసు కట్టుదిట్టమైన భద్రత మధ్య మహబూబాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో చేపట్టిన పురపాలక వైస్ చైర్మన్ ఎన్నికలు బీఆర్ఎస్‌కు చెందిన 24 వ వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ అలివేలు సమక్షంలో జరిగిన వైస్ చైర్మన్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం, స్వతంత్ర కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ వెంకన్నను కాంగ్రెస్ కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి ప్రతిపాదించగా సీపీఎం కౌన్సిలర్ సూర్నపు సోమయ్య బలపరిచారు. ఎన్నికల్లో 32 మంది కౌన్సిలర్లులతో పాటు ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు ఓటు వేసి మారినేని వెంకన్నను ఏకగ్రీవంగా వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు.

ఎన్నికల కొనసాగింది ఇలా...

రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మానుకోట రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ అధీనంలో ఉన్నాయి. మహబూబాబాద్ మున్సిపాలిటీలో 36 మంది కౌన్సిలర్ ఉండగా ఒక కౌన్సిలర్ మృతి చెందగా 35 మంది ఉన్నారు. ఇందులో 29 మంది కౌన్సిలర్లు రాజకీయాలకతీతంగా వైస్ చైర్మన్ ఎండి ఫరీద్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ఫిబ్రవరి 14న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అందజేశారు. దాంతో అద్వైత్ కుమార్ సింగ్ మార్చి 4న అవిశ్వాస తీర్మానం సమావేశం ఏర్పాటు చేశారు. పురపాలక సంఘం కార్యాలయంలో సమావేశంలో ఎన్నికల అధికారిగా ఆర్డీవో అలివేలు సమక్షంలో అవిశ్వాస తీర్మానం సమావేశం ఏర్పాటు చేయగా 30 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్సీ అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయడంతో వైస్ చైర్మన్ ఫరీద్‌గా పదవి కోల్పోయారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో మళ్లీ విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి వైస్ చైర్మన్ ఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక అందించారు. మార్చి 26న వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో మంగళవారం నిర్వహించిన వైస్ చైర్మన్ ఎన్నికల్లో 35 మంది కౌన్సిలర్లగాను 32 మంది హాజరై వెంకన్నకు అనుకూలంగా చేయెత్తారు. 20 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు 10 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఇద్దరు సీపీఎం కౌన్సిలర్లు వెంకన్నకు అనుకూలంగా ఓటు వేశారు. ఇద్దరు సీపీఎం కౌన్సిలర్లు మాజీ వైస్ చైర్మన్ హాజరు కాలేదు. ముగ్గురు కో ఆప్షన్ సభ్యులకు కూడా సమావేశానికి హాజరయ్యారు. అలాగే మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డితోపాటు ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావులు మారినేని వెంకన్నకు ఓటు వేశారు. ఎన్నికకు మాజీ వైస్ చైర్మన్ ఫరీద్ సీపీఐ ఇద్దరు కౌన్సిలర్లు హాజరు కాలేదు. దాంతో రిటర్నింగ్ అధికారి అలివేలు ఆధ్వర్యంలో మారినేని వెంకన్న ఏకగ్రీవంగా వైస్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేసి వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు.

వెంకన్నకు అభినందనలు...

రాజకీయాలకతీతంగా కనీవిని ఎరుగని రీతిలో మెజార్టీ సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా వైస్ చైర్మన్‌గా ఎన్నికైన మారినేని వెంకన్నకు జిల్లా అధికార యంత్రాంగం అభినందనలు తెలిపారు.రెవెన్యూ,పోలీస్, మున్సిపల్ అధికారులు శాలువాలు కప్పి సన్మానించారు. మున్సిపల్ కౌన్సిలర్లు కార్యకర్తలు టపాసులు పేల్చి రంగుల చల్లుకొని హంగామా చేశారు.

మూడంచెల భద్రత మధ్య ఎన్నిక

ఎన్నిక సందర్భంగా పోలీసులు మున్సిపల్ కార్యాలయ సమీపంలో మూడు అంచల భద్రత ఏర్పాట్లుచేశారు.మున్సిపల్ కార్యాలయానికి రెండు ఫర్లాంగుల దూరంలో ట్రాఫిక్‌ను నిలిపివేసి 144 సెక్షన్ అమలు చేశారు.మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళకుండా అండర్ బిడ్జి వద్ద ముకుంద టాకీస్ వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేశారు. అలాగే మున్సిపల్ కార్యాలయ ఆవరణలోకి వెళ్లకుండా రెండవ భద్రత ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ సిఐ దేవేందర్ ఆధ్వర్యంలో పది మంది ఎస్సైలు 50 మంది పోలీస్ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఎన్నికల ప్రాంగణంలోకి మీడియాను కూడా అనుమతించలేదు. పూర్తి భద్రత ఏర్పాట్ల మధ్య జరిగింది.

ఎక్సైజ్ కార్యాలయంలో మద్యం మాయం..?

- సీజ్ చేసిన మద్యాన్ని అక్రమ తరలింపు..!

నవతెలంగాణ-తొర్రూరు




ఎక్సైజ్ శాఖలో ఇంటి దొంగలే రాజ్యమేలుతున్నారు. అక్రమాలను అరికట్టాల్సిన వారే తప్పుదారి పట్టి అక్రమార్జనకు తెరలేపుతున్నారు. అక్రమ మద్యం, నాటుసారా, గంజాయి తదితరాలను నియంత్రించి ప్రజలను కాపాడాల్సింది పోయి.. ఎక్సైజ్ సిబ్బందే ఎంచక్కా గతంలో పట్టుబడిన మద్యాన్ని దారి మళ్లించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ పట్టణ ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో గతంలో పట్టుబడిన భారీ మద్యాన్ని సీజ్ చేసిన విషయం తెలిసిందే. కానీ సీజ్ చేసిన మద్యాన్ని పక్క త్రోవ పట్టించడానికి ఎక్సైజ్ అధికారులు పక్కా పథకం వేశారు. గతంలో ఎక్సైజ్ అధికారుల సోదాల్లో స్వాధీనం చేసుకున్న మద్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా స్థానిక పట్టణ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయం దగ్గర నుండి సీజ్ చేసిన మద్యంను తీసుకెళ్తుండగా ఇద్దరు స్థానికులు వీడియోలు ఫోటోలు తీసి.. ఆ సీజ్ చేసిన మద్యాన్ని పట్టణ కేంద్రంలోని భద్రకాళి వైన్స్‌కు ఇద్దామని ఎక్సైజ్ అధికారులు వెళ్ళగా.. భద్రకాళి వైన్స్ దగ్గరకు ఆ ఇద్దరు స్థానికులు ఆటోను వెంబడించగా.. స్థానికులు సీజ్ చేసిన మద్యాన్ని ఎక్కడికి తరలిస్తున్నారని అడుగుతున్న క్రమంలో గమనించిన.. భద్రకాళి వైన్స్ యజమాని మా షాపులో వద్దంటే వద్దని చెప్పగానే... మరో వైన్స్ షాపుకు తరలించినట్లు సమాచారం.

ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు స్పందించి అక్రమానికి పాల్పడిన ఎక్సైజ్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా తరలిస్తున్న మద్యాన్ని చూసిన స్థానికులతో సంబంధిత అధికారులు డీలింగు మాట్లాడుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అంశాలన్నీ క్షుణ్ణంగా తెలియాల్సి ఉంది... మరో షాపు కు తరలించిన ఆధారాలు కూడా తెలియాల్సి ఉంది. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేయగా అందుబాటులో లేరు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి


నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లాలో గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సిఎంఆర్ లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ ఎన్.ఐ.సి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్‌లి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, (461) గ్రామ పంచాయితీల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యచరణ ప్రకారము చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఐకెపి ఆధ్వర్యంలో (49), పిఏసీఎస్ ఆధ్వర్యంలో (125), జీసీసీ (7), ఇతర (4) కలిపి మొత్తం (185) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ప్యాడి క్లీనర్, టార్పలిన్స్, గన్నీస్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కస్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రసాద్, డిసిఎస్ఓ కృష్ణవేణి, డిసిఓ,డిఎఓ, డిహెచ్ఓ మరియన్న, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుడుంబాను నియంత్రించాలని వినతి

నవతెలంగాణ-గార్ల



మండలంలోని బుద్దారం తండాలో విచ్చలవిడిగా సాగుతున్న గుడుంబాను నియంత్రించాలని డోర్నకల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు దాసరి నాని యాదవ్ మంగళవారం ఎస్సై జీనత్ కుమార్ కు స్థానిక పోలీసు స్టేషనులో పిర్యాదు అందజేశారు.బుద్దారం తండాలో నాటు సారా అమ్మకాల వలన డోర్నకల్, పరిసర ప్రాంతంలో ప్రాంతాలకు చెందిన ప్రజలు గుడుంబా సేవించి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలో గొడవలు సృష్టించే అవకాశం ఉందని బుద్దారం తండాలో గుడుంబా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

దాడి ఘటనపై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

యువకుడిపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చంద్రగిరి గ్రామానికి చెందిన భూక్య రమేష్ అనే యువకుడు గతంలో అదే గ్రామానికి చెందిన బాలిక ను ప్రేమించిన విషయంలో జైలుకుపోయి రాగా మనసులో పెట్టుకున్న బాలిక తల్లిదండ్రులు గంగావత్ సునీత, మాల్సూర్,మంగీలాల్ అనే ముగ్గురు వ్యక్తులు రోడ్డుపై అడ్డగించి కర్రలతో దాడి చేసి గాయపరిచారని బాధితుడు రమేష్ పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

ఉచిత శిక్షణకు ధృవపత్రాల పరిశీలన

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలోని అర్హులైన యస్సీ విద్యార్థిని విద్యార్థుల నుండి గ్రూప్స్‌లో ఉచిత శిక్షణ కొరకు ఆన్‌లైన్ www.tsstudycircle.co.inలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆర్.బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేళ అప్లై చేయకుండా ఉన్న విద్యార్థులు ఆసక్తి కలిగి వుంటే ఇప్పటి వరకు వెరిఫికేషన్ కానీ విద్యార్థులు కూడా ఆసక్తి ఉన్నట్లుయితే అట్టి విద్యార్థులకు ఈ నెల 28 వరకు డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ఉంటుందని, ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్ స్లిప్ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారికార్యాలయంలో సంప్రదించాలని, సందేహాలకు 9440120620లో సంప్రదించగలరని తెలిపారు.



పేదలకు అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం విలేజ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాంగోజు ఉపేంద్ర అత్త రంగోజు రుక్కమ్మ ఇటీవల అకాల మరణం చెందారు. ఆమెకు సౌందర్య, సరస్వతి, వెంకటలక్ష్మి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రుక్కమ్మ కుమారుడు కూడా గతంలోనే మరణించడంతో ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయారు. ఉండడానికి ఇల్లు కూడా లేని వారి పరిస్థితులను గ్రామంలోని గ్రామ పెద్దల బాలకృష్ణ రెడ్డి తమ్ముడు ద్వారా విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి 50 కేజీల బియ్యం నెలసరికి సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసారు. ఈ కార్యక్రమంలో దామర కొండ ప్రవీణ్, ఎర్రం శెట్టి అశోక్, వీరేందర్, రాజా కొండేటి కళాధర్, గ్రామస్తులు కత్తెరసాల శ్రీను, కీర్తి సురేందర్, చిట్ల సంపత్, మాసాడి శ్రీను, చిట్ల రవి, బైరు వెంకన్న, కాటం రాంరెడ్డి, కనుకుల రాంబాబు, ఎన్నమాల మహేందర్, కొలిపాక వెంకన్న, తోట వెంకన్న, తుంపిల్ల వెంకన్న, అజ్మీర రమేష్, బోళ్ల కట్టయ్య, కొల్లూరి స్వామి, లావుడ్య వెంకన్న, గూబ రాజు, ఉల్లి వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకన్న సొసైకాండ్ల సుభాష్ రెడ్డి, వంగాల కిషన్ రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, గుండు లక్ష్మీనారాయణ, ఉట్కూరి రాజు, నారబోయిన సోమయ్య పెదబోయిన ఎల్లయ్య, షేక్ బూబమ్మ, షేక్ యాకూబ్, ఎస్‌కే. బాబు, కీర్తి సమ్మయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భూమి కేసులో జైలు, జరిమానా

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ (బంగ్లా)కు చెందిన ఒకరికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఒక సంవత్సరం శిక్షతో పాటు జరిమానా విధించారని మరిపెడ ఎస్సై ఎస్కె తహెర్ బాబా తెలిపారు. వివరాల ప్రకారం 2014లో మరిపెడబంగ్లాకు చెందిన బండి వేణు సర్వే నెంబరు 469 లో 151 గజాల భూమిలో ఇంటి నిర్మాణం చేస్తుండగా నాసర్ల ఎల మంచమ్మ భర్త వెంకయ్య అను ఆమె అడ్డుకోగా బండి వేణు 2014 మరిపెడ పోలీస్ స్టేషన్ దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్ట్‌లో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్ట్‌లో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీ.గణేష్ ఆనంద్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత నాసర్ల ఎల మంచమ్మకి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణను తొర్రూరు డీఎస్పీ సురేష్, సీఐ హతిరాం, ఎస్ఐ తాహెర్ బాబా అభినందించారు.



చిన్నా నాటి మిత్రుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ధన్నసరి గ్రామానికి చెందిన కొండా నాగయ్యకు చిన్న నాటి మిత్రులు ఆర్థిక సహాయం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నాగయ్య ఆరోగ్య పరిస్థితిపై కేసముద్రం స్టేషన్ జడ్పీపిఎస్ఎస్ 2002-03 ఎస్ఎస్సీ చెందిన పూర్వ విద్యార్థులైన నాగయ్య మిత్రులు సేకరించిన డబ్బులను వైద్య ఖర్చుల నిమిత్తం బాల్య మిత్రుడికి రూ.20 వేలను అందజేసి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నద్దునూరి అశోక్ స్టాలిన్, మిట్టగడుపుల మహేందర్, చిట్ల సంపత్, భూక్య వాల్య, కొడారి నాగేంద్ర బాబు, భూక్య బాలు, కడారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరేవారిని వ్యతిరేకిస్తున్నాం

- మండల పార్టీ అధ్యక్షులు జినకాల రమేష్

నవతెలంగాణ-మరిపెడ

గత 10 సంవత్సరాల కాలంలో ప్రతిపక్షంలో ఉండి ఎన్నో కేసులు బనాయించి మాపై అక్రమ కేసులు పెట్టిన నాయకులే మళ్లీ కాంగ్రెస్‌లో చేరడం సబాబు కాదని కాంగ్రెస్ అధిష్టానం పునర్‌పరిశీలన చేయాలని నరసింహులపేట కాంగ్రెస్ మండలాధ్యక్షులు జినుకాల రమేష్ కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. నర్సింహులపేట మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీలో చేరే వారు నిజాయితీ నిరూపించుకొని రావాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాలు పార్టీ కోసం మేము పడ్డ కష్టమంతా స్థానిక డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ కు అన్ని విషయాలు తెలుసుఅన్నారు. పార్టీ కొరకు కష్టపడే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామాని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు జినుకల రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.



కాళేశ్వరం హుండీల లెక్కింపు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం హుండీలను మంగళవారం ఆలయ ఈవో ఎస్ మహేష్ ఆధ్వర్యంలో పర్యవేక్షకులు టి సాయిబాబ పర్యవేక్షణలో హుండీలు లెక్కించారు. హుండీల్లో 76 రోజులకు గాను రూ.22,78,554 ఆదాయం వచ్చినట్టు ఈవో మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఎస్ ప్రసాద్, దేవస్థానం సిబ్బంది, శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి కామారెడ్డి సభ్యులు 75మంది, శ్రీ ముక్తీశ్వర సేవా సమితి రాగినేడు సభ్యులు 13మంది, హైదరాబాద్ శ్రీ భ్రమరాంబిక సేవా సమితి సభ్యులు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపు లీకేజీతో నీరు వృథా...

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఎదురుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ అయ్యి నీరు వృథాగా పోతోంది. నాలుగు రోజులుగా పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టకపోవడం గమనార్హం. దీంతో నీరంతా రోడ్డుపైకి చేరి బురదమయంగా మారి ఇబ్బందులు తలెత్తుతునానయని స్థానికులు పేర్కొంటున్నారు. పైప్‌లైన్ నుండి వచ్చే నీరు కూడా కలుషితం కావడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని, మిషన్ భగీరథ అధికారులు స్పందించి లీకైన పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మోడీని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేయాలి

- ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు





నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్‌ను ప్రజలు గద్దె దించినట్టే దేశంలో నియంతత్వ విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోడీని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేయాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వరంగల్ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షత వహించగా వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి కత్తి వెంకటస్వామితో కలిసి ఆమె హాజరై మాట్లాడారు. బీజేపీతో ప్రజాస్వామ్యానికి, దేశ మనగడకు ప్రమాదం పొంచి ఉందని ఆరోపించారు. దర్యాప్తు సంస్థలకు ఏజెంట్ గా మోడీ పని చేస్తున్నాడన్నారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడం మోడీ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎలక్టోల్ బాండ్ పేరుతో ఖాతాలను సీజ్ చేయడం చట్ట విరుద్ధమని దాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 17కు 17 ఎంపీ స్థానాలు గెలుస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని గెలవడం కోసం భూపాలపల్లి నియోజకవర్గం నుండి అధిక మెజార్టీని ఇచ్చి గెలిపించాలని కార్యకర్తలను కోరారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... కార్యకర్తలు సైనికుడిల్లా పని చేయాలని కోరారు. పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధం కావాలని యువ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోవచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. 2022 వరకు దేశంలో ఉన్న పేదలందరికీ ఇల్లు కట్టిస్తామని గత ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన మాట తప్పిందన్నారు. బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ. 500 గ్యాస్,10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దైవ సన్నిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆపరేట్ చేస్తున్న దర్యాప్తు సంస్థలు వాటిని వెంటనే ఎలక్షన్ కమిషన్ నిలిపివేయాలన్నారు. గడిచిన 10 సంవత్సరం లో తెలంగాణ ప్రజల ఆస్తులను దోచుకున్నా బీఆర్ఎస్, బీజేపీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర ట్రేడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కట్టంగూర్ రామ్ నరసింహ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టిపిసిసి సభ్యుడు చల్లూరి మధు, కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్, బుర్ర కొమరయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పరకాల మాజీ మార్కెట్ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, కౌన్సిలర్లు ముంజల రవీందర్, శిరుప అనిల్, జిల్లా నాయకులు మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు...

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో నియోజకవర్గంలోని బీఆర్ఎస్‌కు చెందిన జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులతోపాటు మాజీ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో చేరారు. వారికి ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్, పార్లమెంట్ ఇన్‌చార్జి కత్తి వెంకటస్వామి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో భూపాలపల్లి జేఏసీ కన్వీనర్‌గా పైడిపల్లి రమేష్, లారీ టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడు చెరుకు తోట శ్రీరాములు, రాష్ట్ర నాయకుడు ముద్దమల్ల భార్గవ్, రాంపూర్ గ్రామ సర్పంచ్ తాటి వెంకన్న, లారీ అసోసియేషన్ నాయకులు నూకల నరసింహారెడ్డి, కాశీంపల్లి గ్రామానికి చెందిన తాటి అశోక్, భూపాలపల్లి పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు మంతెన రాజేశ్వర్ తదితర నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ... రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని లక్ష మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఏ గ్రామాల్లో ఎక్కువ ఓట్లు తీసు కొస్తారో ఆ గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని, రానున్న స్థానిక ఎన్నికల్లో ఎవరైతే కష్టపడి పార్టీకి పని చేస్తారో వారికే ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలుగా, సర్పంచులుగా నిలబెట్టి గెలిపిస్తానన్నారు.

పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ విధులు కేటాయింపునకు సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో భూపాలపల్లి నియోజకవర్గానికి సంబంధించి మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వరంగల్ ఎస్సి నియోజకవర్గం, భూపాలపల్లి అసెంబ్లీ నియోజక వర్గ పరిధి 275 పోలింగ్ కేంద్రాలు, మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి 130 పోలింగ్ కేంద్రాలు, ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ర్యాన్డమైజేషన్ మొదటి దశ పూర్తి చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి రెవెన్యూ జిల్లా పరిధిలోని మొత్తం 410 పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్, సహాయక ప్రిసిడింగ్ అధికారులు, ఓపిఓలు కేటాయింపునకు మొదటి విడత ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు తెలిపారు. 20శాతం సిబ్బందిని అదనపు కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. జిల్లాలో మొత్తం 490 మంది ప్రిసైడింగ్ అధికారులు, 624 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1064 మంది ఓపిఓలు కేటాయింపును ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్ఐసి ఆన్లైన్ సాఫ్ట్‌వేర్‌లో పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు చెప్పారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీపీఓ శామ్యూల్, మత్స్యశాఖ అధికారి అవినాష్, ఎన్నికల విభాగం డీటీ అబ్బాస్, ఈడీఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ రికార్డులను ఎంపీడీఓ తనిఖీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీని మంగళవారం ఎంపీడీఓ శ్యాం సుందర్ సందర్శించి పలు రికార్డులు తనీఖీ చేశారు. నీటి సరఫరాకు సంబంధించి ఎంజీఎన్ఆర్ఈజీఎస్, సెవెన్ రిజిస్టర్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. వేసవి సందర్భంగా చలివేంద్రం, చేతిపంపులు మరమ్మతులు చేపట్టాలన్నారు. నర్సరీ మొక్కల ఎదుగుదలకు తగు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చేలకల రాజుయాదవ్, కారోబార్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ నాయకుల చేరిక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో మంగళవారం మండలంలోని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీపీ యారా సుజాత సంజీవరెడ్డి దంపతులు, వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వరరావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మంద సుధాకర్, మాజీ సర్పంచ్ కొనుకటి అరవింద్ రెడ్డి, మండల నాయకులు పడిదల నర్సింగరావు, మంగళపల్లి శ్రీనివాస్, చందర్ తదితరులు చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా నాయకులు రాం నరసింహారెడ్డి, తక్కలపల్లి రాజు, మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, నాయకులు ప్రకాష్ రావు,పున్నం చంద్రరావు, రఫీ, కొముురయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాసీంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పలువురు మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లూరి సమ్మయ్య, ముత్యాల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. భూపాలపల్లి మున్సిపల్ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ తాటి ఐమావతి అశోక్, జంగేడు పీఏసీఎస్ డైరెక్టర్ పులి వేణుగోపాల్‌గౌడ్, భూపాలపల్లి లారీ అసోసియేషన్ కోశాధికారి, జాయింట్ సెక్రెటరీలు బేతు రమేష్, గండి చిరంజీవి, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ నాగపురి సమ్మయ్యగౌడ్, కోల్ ట్రాన్స్‌పోర్ట్ సహాయ కార్యదర్శి రేశ్మ కుమార్, జిల్లా నాయకులు నిమ్మల దశరథ్, జీవన్ కుమార్‌తో సహా సుమారు 100మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

యాసంగి ధాన్యం కొనుగోలుకు 189 కేంద్రాలు

నవతెలంగాణ-భూపాలపల్లి

యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... యాసంగి ధాన్యం కొనుగోలుకు జిల్లా వ్యాప్తంగా 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఐకెపి 8, సహకార శాఖ 164, డిసిఎంఎస్ 13, జీసిసి 4 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఏప్రిల్ మొదటి వారం నుండి జూన్ 30వ తేదీ వరకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. కొనుగోలు ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కావాల్సిన మౌలిక వసతులతో పాటు అన్ని కేంద్రాల్లో ప్యాడీ క్లీనింగ్ మిషన్, డిజిటల్ వేయింగ్ మిషన్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. గన్ని బ్యాగులను నిలువ చేసుకోవడానికి గదులను సిద్ధం చేయాలని తెలిపారు. గన్ని బ్యాగుల కొరత రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని తాలు, మట్టి, రాళ్ల లేకుండా మేలైన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు తీసుకొచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి మన జిల్లాలోకి ధాన్యం రాకుండా పటిష్ట నియంత్రణ చేసేందుకు అంతర రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటుతో పాటు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో సాగులో ఉన్న వరికి సంబంధించి సొంతానికి వినియోగించుకునేది, విత్తనాల కొరకు ఉంచేది, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం ఎంత అనేది నివేదికలు అందచేయాలని ఆదేశించారు. క్రాప్ బుకింగ్ ప్రకారం కొనుగోలు ప్రక్రియ జరగాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సరఫరాల అధికారి నర్సింగరావు, పౌర సరఫరాల సంస్థ డీఎం రాఘవేందర్, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకారశాఖ సహాయ రిజిస్ట్రార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

ములుగు : యాసంగి 2023-24 ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్‌జీతో కలిసి పాల్గొన్నారు. సిఎంఆర్ రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందన్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 10 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుది ట్టంగా అమలయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబం ధించి సీఎంఆర్ రైస్ డెలివరీ సకాలంలో పూర్తి చేసే విధంగా రైస్ మిల్లులను పర్యవేక్షిస్తా మని అన్నా రు. జిల్లాలో ఏర్పాటు చేయబోయే ధాన్యం కొను గోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేసుకోవాలని అధికారు లకు సూచించారు. డీఆర్‌డీఓ శ్రీనివాస్ కుమార్, డీసీఎస్ఓ రాంపతి, డీసీఓ సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ్ చంద్ర, జిల్లా రవాణా శాఖ అధికారి సిరాజ్ అహ్మద్, లీగల్ మెట్రాలజి అధికారిని శ్రీలత, మార్కెటింగ్ కమిటి సెక్రటరీ సుచరిత పాల్గొన్నారు.

పిఏసిఎస్ చైర్మన్‌పై అవిశ్వాస సమావేశం వాయిదా

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చెప్యాల రామారావు పై డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానానికి భూపాలపల్లి జిల్లా డిసిఓ శైలజ మంగళవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మాన సమావేశం అడ్మినిస్ట్రేషన్ కారణమంటూ వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది. ఛైర్మన్ పై అవి శ్వాస తీర్మానానికి నోటీసులు ఇచ్చిన డైరెక్టర్లు ఎవరు హాజరు కాలేదు. కాగా చైర్మన్ వైపు నుంచి కూడా డైరెక్టర్లు సమావేశానికి హాజరు కాకపోవడంతో బుధవారానికి ఆమె వాయిదా వేసినట్లు ప్రకటించారు. 2020 ఫిబ్రవరిలో జరిగిన సహకార సంఘం ఎన్నికల్లో 13 మంది డైరెక్టర్లకు ఐదుగురు కాంగ్రెస్, ఎనిమిది మంది బీఆ ర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా 8 మంది డైరెక్టర్ల మద్దతుతో మల్లారం గ్రామానికి చెందిన చెప్యాల రామారావు చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టారు.నేడు అయిన సమావేశం జరిగేనా అని పిఏసిఎస్ లోని సభ్యత్వం ఉన్న రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నిబంధనలు పాటించని ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేకున్న వైద్యం చేస్తూ లాబ్స్, టెస్టులు చేస్తున్న ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అతుకూరి శ్రీకాంత్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డీఎంహెచ్ఓ మధుసూదన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్ధంగా, మెడికల్ రిజిస్టర్ బోర్డ్‌లో రిజిస్ట్రేషన్ కాకుండానే చికిత్సలు చేస్తూ అవసరం లేకపోయినా సెలైన్స్, ఇంజక్షన్‌లు ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ఆస్పత్రులకు అనుసంధానంగా మెడికల్ షాప్ లు నడిపిస్తూ రోగులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కమీషన్‌ల కోసం ప్రయివేట్ కార్పొరేట్ హాస్పిటల్స్‌కు రెఫర్ చేస్తూ వైద్య వృత్తికే కలంకం తీసుకొస్తున్నారని అన్నారు. మరికొందరు ల్యాబ్స్ నిర్వహిస్తున్నారని, తక్షణమే విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. లేదంటే ఉద్యమాలను ఉధతం చేస్తామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన డీఎంహెచ్ఓ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కో-కన్వీనర్ గడ్డం కవిత, జిల్లా కమిటీ సభ్యురాలు బుర్ర స్వాతి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన నాగులమ్మ జాతర

- మండే మెలుగుతో తొలి పూజ

నవతెలంగాణ-మంగపేట







గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ నాగులమ్మ జాతర తొలి పూజ "మండే మెలుగుట"తో మంగళవారం అంగ రంగ వైభవంగా ప్రారంభమైంది. మండలంలోని వాగొడ్డు గూడెం గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగలో భాగంగా ఆదివాసీ పూజారులు, వడ్డెలు మండే మెలుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాలాయిగూడెంలో ఉన్న గోదావరి నదిలో ప్రత్యేక పూజలు చేసి ఆదివాసీ మహిళలు గోదావరి జలాలు తీసుకొచ్చి ఆలయం శుద్ధి చేసి గద్దెలను అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న సమ్మక్క,సారక్క ,పగిడిద్దరాజు,ఘడిక మారాజు,ఎర్రమ్మ, కంభ నాగుల గద్దెల వద్ద పూజారులు, వడ్డెలు డోలు వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. .రాత్రి 3గంటల సమయంలో మండే మెలుగుట కార్యక్రమాన్ని ఆదివాసీ సంప్రదాయ బద్ధంగా, నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యంలో నిర్వహించగా పూజారులు, వడ్డెలు బాడిశ నాగరమేష్, మడకం లక్ష్మయ్య,సోడి సత్యం ,మూయబోయిన శివ, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క,కోర్స శ్రీకాంత్, చౌలం భవాని, కట్టం సమ్మక్క, తుర్స చిన్నాబ్బాయి, సోడి శ్రీను, ఇర్ప రామకృష్ణ, కొమరం ధనలక్ష్మి, కొమరం పాపరావు, ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్‌రావు, కోర్స ముసలయ్య, కారం సాంబయ్య, మడకం రమేష్, కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు తలెత్తొద్దు

- జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ





నవతెలంగాణ - ములుగు

వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో తాగునీటిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామాల వారీగా జనాభా, నీటి నిల్వ సామర్థ్యం, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఫిల్లింగ్, హ్యాండ్ పంప్స్, వాటి పనితీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉన్న హ్యాండ్ పంప్స్‌ను మరమ్మతులు వెంటనే ఉపయోగంలోకి తేవాలని సూచించారు. తాగునీటి విషయంలో అధికారులు వాటర్ రిజిష్టర్‌ను నిర్వహించాలని, నూతనంగా మంజూరైన పనుల మరమ్మతుల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. రాబోయే మూడు నెలల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీనివాసకుమార్, ఎన్పీడీసీఎల్ డీఈ నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ మల్లేశం, మండలాలు, గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ తనిఖీ


నవతెలంగాణ- ములుగు

భూపాలపల్లి, ములుగు జిల్లాల డ్రగ్ ఇన్స్పెక్టర్ జె.కిరణ్ కుమార్ ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి నార్కోటిక్ డ్రగ్ లైసెన్స్ జారీకి అన్ని వసతులు ఉన్నాయా అని తనిఖీ చేశారు. ఫార్మసీ మెయిన్ స్టోర్, సబ్ స్టోర్, బ్లడ్ బ్యాంకును సందర్శించి రిజిస్టర్లను తనిఖీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి జగదీశ్వర్, ఫార్మసిస్ట్ సమ్ములు, బ్లడ్ బ్యాంక్ ఎల్ టి కృష్ణ, విజయ్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

చెరువులపై హక్కులు కల్పించాలి

- గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ/తాడ్వాయి



గిరిజనులకు ఏజెన్సీ ప్రాంతాల్లోని చెరువుల కుంటలపై పూర్తి హక్కులు కల్పించాలని గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సిద్ధమైన సురేందర్ అన్నారు. మంగళవారం సంఘం సభ్యులతో కలిసి ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో 9మండ లాలకు చెందిన గిరిజన మత్స్య పారిశ్రామిక అధ్యక్ష కార్యదర్శులు సమా వేశమై మత్స్య సంపదపై చర్చించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ఏజెన్సీలో మత్స్య సంపద అభివద్ధికి పుష్కలమైన వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, జలాశయాలు ఉన్నాయ న్నారు. మత్స్య సంపద వద్ధితో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకా శాలు అందుతాయన్నారు. గిరిజన మహిళా మార్కెటింగ్ సంఘాలు ఏర్పాటు చేసి వివిధ రకాల చేపల పెంపకం కోసం శిక్షణ ఇప్పించాలని కోరారు. ఐటీడీఏ ద్వారా గిరిజన మత్స్య కారులకు వలలు, సైకిల్ మోటార్లు, పడవలు, సీతల యంత్రాలు, మార్కెటింగ్ షెడ్స్, మత్స్య కారుల కమిటీ భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిద్ధబోయిన సురేందర్, ఉపాధ్య క్షులుగా ఎట్టి పాపారావు, ప్రధాన కార్యదర్శిగా ఆలం భాస్కర్, సహాయ కార్యదర్శిగా వజ్జ సురేందర్, కోశాధికారి గా సొర్లం ఆదినారాయణ, ఆర్గనైగింగ్ సభ్యులుగా, పెరుమాండ్ల సుధాకర్, మడప శ్రీనివాస్, వజ్జ సాంబయ్య, ఈసం జనార్దన్, కొముురం చంద్రయ్య, ఇర్ప కష్టారావు, చర్ప శ్రవణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | మార్చి 27, 2024 | www.navatelangana.com

ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన యువకుడు మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ
మండల కేంద్రానికి చెందిన కుమ్మరి మణికుమార్(20) ప్రేమ వివాహం చేసుకున్న కొద్దిరోజుల్లోనే మృతి చెందినట్లు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ తెలిపారు. కుమ్మరి సమ్మయ్య సమ్మక్క దంపతుల కుమారుడు మణికుమార్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. మండల కేంద్రంలోని 6వ వార్డుకు చెందిన కొండాయి సంధ్యను ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొన్ని రోజులుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 23న ఇంటిలో గొడవ జరగడంతో భార్య పుట్టింటికి వెళ్లింది. కాపురానికి రావాలని మణికుమార్ అత్తగారి ఇంటికి వెళ్లి భార్యను పిలిచాడు. తరుచూ గొడవ పెడుతున్నావని, తన బిడ్డను పంపనని అత్త చెప్పడంతో భార్య కాపురానికి రావడం లేదని మనోవేదనకు గురయ్యాడు. ఈనెల 24న మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. చికిత్స నిమిత్తం ఏటూరునాగారం తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం నిమిత్తం సోమవారం ములుగుకు తరలిస్తుండగా మృతి చెందాడు. సూసైట్ నోటు రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లక్ష్మీనరసింహస్వామి జాతరకు పోటెత్తిన సందర్శకులు

● ప్రత్యేక ఆకర్షణగా ప్రభ బండ్లు

నవతెలంగాణ-రేగొండ
కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి జాతర రెండో రోజు సందర్శకులు భారీగా తరలివచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జాతర కార్యక్రమాలు యథావిధిగా జరిగాయి. సందర్శకులు ఎడ్లబండ్లు, ప్రైవేటు వాహనాలలో భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభ బండ్లను అందంగా ముస్తాబు చేసి డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, లంబాడి నృత్యాల నడుమ ప్రజలు స్వామిని దర్శించుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుండి సందర్శకులు భారీగా తరలొచ్చారు. జోగయ్య పల్లి కనుకుంట్ల దేవేందర్ ఇంటి నుండి వచ్చిన స్వామివారి ఉత్సవ విగ్రహాలను, లింగాల కోసరి ఇంటి నుండి వచ్చిన ఆండాలమ్మ, గోదాదేవి ఉత్సవ విగ్రహాలను ఆలయంలో



ప్రత్యేక పూజలు నిర్వహించి డోలోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామితో పాటు ఆండాలమ్మ, గోదాదేవి ఉత్సవ విగ్రహాల డోలోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో కౌట్స్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జాతరలో సేవలందించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిని హిమబిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, ఘనపురం ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది దితో కలిసి బందోబస్తు చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ ముల్కనురి బిక్షపతి, ఈవో శ్రీనివాస్ లు జాతరలో ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు రూ.1 లక్ష74 వేలతో జాతర బైపాస్ దారిలో 20 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ బిక్షపతి తెలిపారు. ఎస్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్‌రావు సుమారు 30వేల మజ్జిగ ప్యాకెట్లను సందర్శకులకు పంపిణీ చేశారు. కొడవటంచ గ్రామంలో పారిశుధ్య నివారణ కార్యక్రమాలను గ్రామ స్పెషల్ ఆఫీసర్ మైథిలి, పంచాయతీ కార్యదర్శి అమూల్య పరిశీలించారు. ధర్మకర్తలు మల్ల బోయిన శ్రీధర్, మూల ఓం కార్, దోబిలి కోటేశ్వరరావు, శ్రీపతి సుదర్శన్, సదిరం లక్ష్మి, ఇల్లి కళావతి రవి, పేరాల తిరుపతిరావు, పోలీ సాని శ్రీనివాసరావు, సబ్బిడి సంజీవరెడ్డి, తూపురాణి బుచ్చమాచార్యులు, కూనాడి సుఖేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది రవి, శ్రావణ్, సుధాకర్, రాజు పాల్గొన్నారు.



'బాలాజీ ఇంటిగ్రేటెడ్' విద్యార్థి రెహాన్ పాషా ప్రతిభ

నవతెలంగాణ - ములుగు
జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు చెందిన విద్యార్థి రెహాన్ పాషా సైనిక్ స్కూల్ లో 2024 - 25 సంవత్సరానికి గాను ప్రవేశానికి సీటు సాధించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రజనీకాంత్ మంగళవారం తెలిపారు. రెహాన్ పాషా సైనిక్ స్కూల్ ప్లేస్ మెంట్ సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు రంజిత్ రెడ్డి, రాకేష్ శర్మ, స్వాతికి బిట్స్ స్కూల్ యాజమాన్యం డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి రెహాన్ పాషాకు మేనేజ్మెంట్ వారు అభినందనలు తెలిపారు. రెహాన్ పాషా ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్‌ను కలిసిన 'సమ్మయ్య'

నవతెలంగాణ-మల్హర్‌రావు
జాతీయ కాంగ్రెస్ పార్టీ నేషనల్ కోఆర్డినేటర్, ఓబీసీ టీవీ సిసి అధికార ప్రతినిధి వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి కత్తి వెంకట స్వామిగౌడ్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వచ్చాడు. మంగళవారం బీసీ జాతీయ సంఘం ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ కుల గణగన ప్రక్రియ మొదలు పెట్టాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.1000కోట్లు కేటాయించాలన్నారు. నామినేట్ పదవుల్లో బడుగు బలహీన వర్గాల బీసీలను గుర్తించి ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు.


'శీనుబాబు' పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్
కాటారం మండలం లోని గారెపల్లిలో తోట సమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గారేపల్లిలో గంట సమత మతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బయ్యారం గ్రామంలో రాంభాయ్ మతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాటారం ఎంపీపీ సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బ నుండి రక్షించుకుందాం...

● డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ - ములుగు
వేసవిలో అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నదని, జిల్లా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య సూచించారు. మంగళవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...



వడదెబ్బ వల్ల పెద్దల్లో మూర్ఛపోవడం గాని, కోమాలోకి వెళ్లిపోవడం, తలనొప్పి, వికారం, వాంతులు, శ్వాస పెరగడం లాంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. పిల్లల్లో ఆకలి లేకపోవడం, విపరీతమైన చిరాకు, మూత్ర విసర్జన తగ్గడం, గుంతలు పడిన కళ్ళు, మతిస్థిమితం కోల్పోవడం, మూర్ఛ ,ఏదైనా భాగం నుండి రక్తస్రావము ఏర్పడటం లాంటి లక్షణాలు ఏర్పడతాయని తెలిపారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలని, వ్యక్తికి వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని అన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం గానీ, కొబ్బరి నీళ్లు ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరిపడా నీరు తాగాలని, బయటికి వెళ్లేటప్పుడు తాగునీరు వెంట తీసుకెళ్లాలని అన్నారు. అడవి, పొలం, మిరపతోట పనులకు వెళ్లేవారు తాగునీరు సరిపడినంత తీసుకెళ్లాలని అన్నారు. బయటికి వెళ్లినప్పుడు తెల్లని రంగు గల కాటన్ దుస్తులు ధరించాలని, తలకు రుమాలు లేదా టోపీ లాంటివి ధరించాలని అన్నారు. ఎండ తగలకుండా గొడుగులు కూడా వాడాలని వాడాలని తెలిపారు. పనులకు వెళ్లేవారు ఉదయం పూటనే త్వరగా పనులు ముగించుకోవాలని, అది కూడా ఉదయం 11 గంటలకు ముగించుకోవాలి అని తెలిపారు. మధ్యాహ్నం 11 నుండి మూడు గంటల వరకు ఎండ పనులు చేయకూడదని,ఎండలో ఆటలు ఆడకూడదని, ఆల్కహాల్ లాంటి మత్తు పానీయాలు, వేడి టీ, కాఫీలాంటివి తీసుకో కూడదని అన్నారు. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినా.. వడదెబ్బకు గురైనా వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని అన్నారు.



బూరుగుగూడెంను ఎస్పై సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్
కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మంగళవారం పలిమెల మండలంలోని బూరుగుగూడెంను పలిమెల ఎస్సై తమాషారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కొత్త వారిని గానీ, అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించొద్దని,కొత్త వారి సమాచారం పోలీస్ వారికి అందించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మావోయిస్టులకు సహాయం చేయడం, ఆశ్రయం ఇవ్వడం నేరం అన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

ఎస్సీ అభివృద్ధి అధికారి తుల రవి

నవతెలంగాణ - ములుగు
ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్సీ అభ్యర్థులకు గ్రూప్-1, గ్రూప్-2,3, ఇతర, పోటీ పరీక్షలకు మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్సీ అభివృద్ధి అధికారి తుల రవి మంగళవారం తెలిపారు. ఇందుకుగాను 78 మంది అభ్యర్థులకు రెసిడెన్సియల్ పద్ధతిలో శిక్షణ ఇవ్వనున్నారని, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవన్ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారికి కులం, ఆదాయం,ఎస్ఎస్సి, ఇం టర్, డిగ్రీ, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటోతో 27, 28 వరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. గతంలో శిక్షణ తీసుకున్నవారు అనర్హులని తెలిపారు.

యూత్ ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్
పలుగుల గ్రామానికి చెందిన నిట్టూరి అనిల్ అకాల మరణం పొందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని ఎస్సీ కాలనీ యూత్, కుంట్లమ్ పలుగుల యూత్ తరుపున పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. మంద సమ్మయ్య, నిట్టూరి శంకర్, మంద బానేష్, చిట్యాల రవి, నిట్టూరి సురేష్, నిట్టూరి సంతోష్, నిట్టూరి రమేష్, నిట్టూరి కరుణాకర్, నిట్టూరి శ్రీకాంత్, లేతకరి భాస్కర్, రాగం రాజేందర్ బర్ల కుమార్ మచ్చ రాజేష్ పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్
మహదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో నానువాళ్ళ పాపక్క ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాన్ని, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల వెంకటస్వామి ఇటీవల శస్త్ర చికిత్స చేసుకోగా మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాబు, మంథని నియోజకవర్గ బీసీ అధ్యక్షు రాలు గీత బాయ్, యూత్ మండల నాయకులు అలీమ్‌ఖాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి డి సునిత

నవతెలంగాణ-భూపాలపల్లి
గ్రూప్-2,3,4 ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి డి సునిత సూచించారు. మంగళవారం స్థానిక విలేకర్లతో ఆమె మాట్లాడారు. ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ (భోజన వసతి) తో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని డిగ్రీ పాసైన ఎస్సీ నిరుద్యోగ యువత ఈనెల 30 వరకు ఆఫ్‌లైన్ ద్వారా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కోర్సుల్లో భాగంగా రాష్ట్రస్థాయి ఉద్యోగాలైన గ్రూప్-2, 3,4 శిక్షణ ఇవ్వనున్నారు. ఇంతకుముందు ఏదేని ప్రభుత్వ సంక్షేమ శాఖ ద్వారా శిక్షణ పొందిన వారు అనర్హులన్నారు. వివరాలకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ కార్యాలయంలో సంప్రదించాచ్చని సూచించారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు : ఏఆర్ఓ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల నిర్వహణ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఏఆర్ఓ,బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హల్ లో 106-వరంగల్ (తూర్పు) నియోజక వర్గం పరిధిలోగల నియోజకవర్గ స్థాయి నోడల్ అధికారులతో ఏర్పా టు చేసిన సమీక్ష సమావేశానికి ఏ ఆర్ ఓ హాజరై సమర్ధ వంత నిర్వ హణకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏఆర్ఓ మాట్లాడుతూ రాబో వు లోక్ సభ ఎన్నిక ల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, చేపట్టాల్సిన చర్యలు, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టు అమలు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, వీఎస్టిలకు అందే ఫిర్యాదులపై తీసుకోవాల్సిన చ ర్యలు , నియోజకవర్గంలో ఉన్న క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌ల గుర్తింపు, నియోజకవ ర్గానికి కేటాయిం చబడి ఉన్న పోలింగ్ అధికారులు వారికి నిర్వహించే శిక్షణతరగతులు, సెక్టోరల్ అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలు, పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి, 85 సంవత్సరాల పైబడ్డ వద్దులు, పిడబ్ల్యూడి ఓటర్లు ఫారం-12 (డి) పంపిణీ న మోదు గురించి తగు ఆదేశాలు జారీ చేశారు. తూర్పు నియోజక వర్గ పరిధిలో 3909 మంది పోస్టల్ బ్యాలెట్‌లు పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటికే 1762 పంపిణీ చేయడం జరి గిందని అధికారులు తెలిపారు. ఎన్నికల సామాగ్రి అందజేత కు సంబంధించి ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సి-విజిల్ ఆప్ సువిధ లాగిన్ లకు సంబంధించిన విషయ పరిజ్ఞానం కలి గి ఉండాలని, ప్రొసీడింగ్ లను సమగ్ర సమాచారంతో డ్రాఫ్టింగ్ చేయాలని, ఎంసిసి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, దివ్యాంగులకు సంబంధించి ఏఎంఎఫ్ ఏర్పాట్లు సరిగాఉన్నాయో లేదో తని ఖీ చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో ర్యాంపుల ఏర్పాట్లను పరిశీలించి తగుఏర్పాట్లు చేయాలన్నారు.

నియోజకవర్గంలో గల 230 పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు త్రిచక్రవాహనాలు అందుబా టులో ఉన్నాయా ? అని అడుగగా అదనం గా కూడా అందుబాటు లో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, సెక్రెటరీ విజయ లక్ష్మి, డిప్యూటీ కమిషనర్ కష్ణ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నందిరాం నాయక్, తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జంక్షన్‌లో పండ్ల పంపిణీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ నాయకురాలు కొండ సుస్మిత పటేల్ జన్మదిన వేడుకలను మంగళ వారం కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లోఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజ రైన పీసీసీ సభ్యుడు నల్గొండ రమేష్ కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు దాసరి రాజేష్, కూచన రవీందర్, సిలివేరు శ్రీనివాస్, సందీప్, పుష్ప, స్వ ప్న ప్రభాకర్, సాంబరాజు, శేషు, వివేక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వర ఆలయంలో దీపారాధన



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఓరుగల్లు సౌందర్యలహ రి భక్త మండలి బందంచే సౌందర్యలహరి స్తోత్రం, శివానందలహరి పారాయణం, శోభారాణి, జయశ్రీల ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి, డాక్టర్ గోనే జగదీశ్వర్, కొమురయ్య, వైకుంఠం, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగ ణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి కోదాటి లక్ష్మి-సంపత్‌రావు పెద్ద కుమారుడు నిరంజన్-శా లిని దంపతులు, చిన్న కుమారుడు దివ్య-సందీప్ దంపతులు తమవంతు సహాయంగా విరాళం రూ. 50,116లు మాజీ సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్‌కు అందజేశారు.

ఆరూరిని కలిసిన 14వ డివిజన్ నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

బీఆర్ఎస్ నుండి ఇటీవల బీజేపీలో చేరిన మాజీ ఎమ్మె ల్యే ఆరూరి రమేష్ ను మంగళవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కు చెందిన బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా ఆరూరి రమేష్‌కు అవకాశం కల్పించడంతో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ నుండి ఆరూరి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుం టా మన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దండు చక్రపాణి, పస్తం స మ్మయ్య, దామెర సదానందం, దామెర అశోక్, ఎల్లంశెట్టి వీరస్వామి, కూచన బిక్షపతి, పిట్ట సరస్వతి, ఓర్సు దేవేందర్, చల్ల రాజు, తరాల కు మార్, సాంబయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

షుగర్‌వ్యాధితో అవయవాలకు ప్రమాదం



నవతెలంగాణ-కాశిబుగ్గ

షుగర్ వ్యాధి వలన శరీరంలోని అన్ని అవయవాలు దెబ్బతిం టాయని సంరక్ష హాస్పిటల్ వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరు పతిరెడ్డి అన్నారు. సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ నగరంలోని అండర్ బ్రిడ్జివద్దఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు ని ర్వహిం చారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతిరెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్‌లు సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ అజిత్ మహ మ్మద్, డాక్టర్ శ్రావణ్ కుమార్‌లు మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, సరైన వ్యాయామం లేకపోవడం వలన షుగర్ వ్యాధిన పడే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు తమఆరోగ్యం పట్ల తగి న జాగ్రత్తలు తీసుకొని, షుగర్ టెస్ట్ రెగ్యులర్‌గా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది కిరణ్, సజన్, మహేష్, రాజ్ కుమార్, మహేష్, సుమలత, సారిక, రమాదేవి, స్వర్ణలత పాల్గొన్నారు.

చేనేత మిత్ర వర్తింపజేయాలి : సీపీఐ

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కార్మికులకు చేనేత మిత్ర పథకాన్ని ప్రభుత్వం వర్తింపచేయాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జి ల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం హైదరాబాదులోని చేనేత జౌళి శాఖ కమిషనర్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని సాంబయ్య సమర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వర్గంలో కటిక పేదరికం అనుభవిస్తున్న పద్మ శాలీలు రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితిలో ఉంటూ, సరైన ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటు న్నారని ఆవేదనవ్యక్తం చేశారు. పొద్దంతా కష్టపడిన కూలి గిట్టుబాటుగాక యువత చేనేతవైపు దృష్టిసారించడం లేదన్నారు. చేనేత తో పాటు పవర్ లూమ్స్ కూడా మూతపడుతున్నాయని, మరమగ్గ కార్మికులకు తాత్కారికంగా ప్రతి నెల 10 వేల రూపాయల అర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్రద్వారా ప్రతిచేనేత కార్మికుడికి రూ.2వేలు, సహాయకుడికి రూ.500లు చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి చేనేత మిత్ర పథకాన్ని కొనసాగించాలని, సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, టెస్కో ద్వారా కొనుగోలుచేసి సొసైటీలకు డబ్బులు చెల్లించాలని, టెస్కో నుండి రావలసిన బకాయిలను సొసైటీలకు చెల్లించాలని, చేనేత భీమాను కొనసాగించాలన్నారు.

ఆర్‌పీఐ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా రవి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అతావాలే రాష్ట్ర అధ్యక్షులు పసుల రవిని వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పసుల రవి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా నియమించిన జాతీయ అధ్య క్షులు కేంద్రమంత్రివర్యులు రాందాస్ అత్తవాలే కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.పార్లమెంట్ అభ్యర్థిగా నాకు సహకరించిన రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు సరిగోముల స్నేహలత, ప్రసాద్, శ్రావణ్ కుమార్‌కు కతజ్ఞతలు తెలిపినారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

చికిత్స పొందుతూ వివాహిత మృతి చెందిన ఘటన మంగళవారం కొత్తపల్లిలో వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ సురేష్ కథనం ప్రకారం మండలంలోని కొత్తపల్లికి చెందిన పస్తం నాగరాజుమౌనిక దంపతులకు ముగ్గురు సంతానం. బుడిగ జంగాల కులానికి చెందిన వీరు కూలీ చేసుకొని తమ పిల్లలను పోషించుకుంటున్నారు. వీరు నూతన ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు తీర్చడంలో కొంత ఇబ్బందులు తలెత్తాయి. దీంతో చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపం చెందిన మౌనిక ఇంట్లో ఎవరులేని సమయంలో ఈ నెల 19వ తేదీన క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో స్థానికులు 108 అంబులెన్స్ వాహనంలో ఆమెను ఎంజీఎకు తరలించగా చికిత్స పొందుతూ మౌనిక మృతి చెందినట్లు ఎంజీఎం వైద్యులు తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా యాసంగిలో ధాన్యం కోనుగోలు చేయాలి

- తాగునీటి సరఫరా ఇబ్బందులు లేకుండాగా చూడాలి
- వార్డు చివరి వరకు నీటిసరఫరా జరగాలి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



నవతెలంగాణ-వరంగల్

యాసంగి 2023-24 ధాన్యాన్ని ప్రణాళిక బద్ధంగా మద్దతు ధర పై కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవి త్రాగునీటి సరఫరా ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరి కోతల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడ ఎటువంటి ప్రజాప్రతినిధులు పాల్గోనవద్దని అన్నారు. యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్రవ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా ,టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి ఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు, టార్పాలిన్ల, గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం పై విస్తత అవగాహన కల్పించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వ చ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోతరాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్‌మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.

వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్నచిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని , ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుస్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలుఅరికట్టాలని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్, ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ ల పరిధి లో తాగు నీటి సరఫరాను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో త్రాగునీటి అవసరాల మేరకు బోరు బావులను, పాత త్రాగునీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని, త్రాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని , ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో ఉన్న త్రాగునీటి వ్యవస్థను ఒకసారి పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తిచేయాలని తెలిపారు.

ప్రతి మున్సిపాలిటీలో చివరివార్డ్, గ్రామాల్లో చివరి ప్రాంతం వరకు త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, సరఫరా లో అంతరాయం ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నయ ఏర్పాట్లు సత్వరమే చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ ప్రసాద్‌రావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సంధ్యారాణి, డీపీఓ కల్పన, డీఆర్డీఓ కౌసల్యదేవి, పబ్లిక్‌హెల్త్ ఈఈ, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఎర్రగట్టు వెంకన్న జాతర







రెండవ రోజు చిన్న రథచక్రాల బండ్ల ప్రదర్శన

నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిమాన్వితుడు, కోరిన కోర్కెలు తీర్చే అలివేలు మంగమ్మపద్మావతి సమేత శ్రీనివాసుడు, ఎర్రగట్టు వెంకన్న జాతర ఉత్సవాలు హోళీ పర్వదినం రోజున ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు జరిగే హసన్‌పర్తి, భీమారం గ్రామాల ఉమ్మడి జాతర కావడంతో హసన్‌పర్తి నుంచి పెద్ద రథచక్రాల రథంపై, భీమారం నుంచి చిన్న రథచక్రాల బండిమీద అలివేలు మంగమ్మ పద్మావతి శ్రీనివాస సమేత ఉత్సవమూర్తులు సోమవారం ఇరు గ్రామాల నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా ఎర్రగట్టుగుట్టకు చేరుకోవడంతో ఐదు రోజుల పాటు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం అర్ధరాత్రి ఆలయ కార్యనిర్వాహణ అధికారి కిషన్‌రావు, 14 మంది ధర్మకర్తలు సమక్షంలో ఆలయ పూజారులు వేదాంతం పార్థసారదాచార్యులు, అరుట్ల శ్రీధరాచార్యులు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణం జరిపించారు. భక్తులు శ్రీవారి కళ్యాణాన్ని చూసి తరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆరెల్లి వెంకటస్వామి, వేల్పుల సదానందం, పెద్దమ్మ సురేష్, మూల నరోత్తంరెడ్డి, అల్లం సాయిచరణ్‌పటేల్, పెనుగుల అశోక్‌కుమార్, సంగాల ప్రశాంత్‌కుమార్, చల్లా సుమంత్‌యాదవ్, అటికం శ్రీనాథ్ గౌడ్, కనపర్తి రాజు, జన్ను శైలజ, వింజమూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్ని ఏర్పాట్లు

ఎర్రగట్టు వెంకన్న జాతర ఉత్సవాలకు జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం ప్రత్యేక దర్శణం, వైద్య శిభిరం, ఆలయ ప్రాంగణంలో విశ్వక్‌సేనా సేవా సమితి వారు నిత్య అన్నదానం ఏర్పాట్లు చేశారు. జాతరలో దొంగల నుంచి రక్షణ కల్పించడమే కాకుండా ఆకతాయిల నుంచి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా రద్దీని ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించేందుకు మహిళా సంఘం నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఎండ తీవ్రత నుంచి భక్తులు తట్టుకునేందుకు ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్ల ఏర్పాటు చేశారు. బిల్డర్ నేదునూరి కోటేశ్వర్ తన పూర్వీకుల జ్ఞాపకార్థం భక్తులకు ప్రత్యేకంగా మరుగుదొడ సౌకర్యం కల్పించారు.

జాతర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు వివిద ప్రాంతాల నుంచి శ్రీవారికి మొక్కు చెల్లించేందుకు చిన్న రథ చక్రాల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ద్వజ స్తంబం చుట్టూ ఎడ్ల బండ్లతో పాటు మేకలు, గొర్రెలు, ఏనుగు రథచక్రాల బండ్లతో భక్తులు ఆలయ ప్రాంగణంలో ప్రదర్శణ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు విశేష పూజ

ఎర్రగట్టు వెంకన్న జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీవారికి విశేష పూజ, కుంకుమార్చన నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. మూడవ రోజు స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చేందుకు ఆవకాశం ఉండడంతో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో వేసవి తాపానికి భక్తులు ఇబ్బంది పడకుండా చల్లనీ తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

రోజురోజుకు పెరుగుతున్న భక్తులు

ఎర్రగట్టు వెంకన్న జాతరకు రోజురోజుకు భక్తుల సంఖ్య పెరుగుతోంది. కోరిన కోర్కెలు తీర్చే శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. వేసవి తాపాన్ని సైతం లెక్కచేయకుండా శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం గోవిందనామస్మరణతో మారుమ్రోగింది.

మొరందందాపై ప్రశ్నించిన వ్యక్తిపై దాడి : పలువురి రిమాండ్

పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు జోరుగా ప్రచారం

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని కన్నారం గ్రామ చెరువులో పది ట్రాక్టర్లు, ఒక జెసిబి సహాయంతో అక్రమ మొరం (మట్టిని) తరలిస్తున్నారని గమనించిన అదే గ్రామానికి చెందిన వ్యక్తి దండబోయిన కుమార్ అక్రమ మొరందందా చేస్తున్న వ్యక్తులను ప్రశ్నించడంతో కుమార్‌పై అక్రమార్కులు దాడి చేసిన సంఘటన సో మవారం చోటుచేసుకుంది. అక్రమ మొరం దందాను అడ్డుకున్న దండబోయిన కుమార్ ఫిర్యాదు మేరకు అక్రమ మొరం దందాకు పాల్పడుతున్నవ్యక్తులను గుర్తించి తహశీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు ఎస్సై డి.హరిత తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కన్నారం చెరువులో 10 ట్రాక్టర్లు, ఒక జెసిబితో అక్రమ మొరం దందాకు పాల్పడుతున్న వ్యక్తులను ప్రశ్నించిన కుమార్‌ను ఇంటికి సాయంత్రం వచ్చిన అక్రమార్కులు ధూషిస్తూ దాదాపు రూ.50 వేలు నష్ట పోయామని దాడికి దిగినట్లు కుమార్ ఫిర్యాదు చేశారన్నారు. అతని ఫిర్యాదు మేరకు 9 మందిని తహశీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు తెలిపారు. బైండోవర్ అయిన వారిలో కన్నారం గ్రామానికి చెందిన జక్కుల రమేష్, సందబోయిన మహేందర్, నక్కరాజు, కాశ బోయిన తిరుపతి, చెరుకు రమేష్, నరెడ్ల రాజు, చెరుకు మల్లేష్, చెరుకు సంపత్, కాశగోని రాజేందర్ లను బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఇంకా మిగతా వారిని బైండోవర్ చేయాల్సి ఉందని అన్నారు.

మండలంలో ప్రజల మధ్య చర్చ ...

ఇట్టి అక్రమ మొరం దందా పై గ్రామంలో మండలంలో చర్చ జరుగుతుంది. ఈ దందాలో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు జోరుగా చర్చ జరుగుతుంది. పట్టుబడితే పలుకుబడి వున్నవారు కాపాడుతారనే సంకల్పంతో అక్రమార్కులు పలుకుబడి ఉన్నవారికి డబ్బులు ముట్టచెప్పినట్లు ప్రజలమధ్య వినికిడి, ఏది ఏమైనా అక్రమ మొరం మట్టి దందాలను అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. మండలంలో అక్రమ మొరం దందా నిర్వహించేవారు పలు సందర్భాలలో అడ్డుకున్న వారిపై దాడి చేసిన సంఘటనలు గతంలో జరిగాయి. అధికారులు గట్టిచర్యలు తీసుకోకపోవడంతో షరా మామూలే అన్నా చందంగా పరిస్థితి ఉంది. స్థానిక అవసరాల పేరిట ఇతరప్రాంతాలకు తరలించి అక్రమార్కులు సొమ్ముచేసుకుంటున్న పరిస్థితి పై ప్రజల మధ్యచర్చ జరుగుతుంది. అక్రమ మొరం మట్టి దందా కొంతమంది రాజకీయ నాయకుల కనుసన్నల్లో జరుగుతుండటంతో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ మొరం మట్టి దందాలను అరికట్టాల్సిన బాధ్యత వారిపై ఉందని ప్రజల మధ్య జోరుగా చర్చ జరుగుతుంది.

ఆలయ పునరుద్ధరణకు పూజలు

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రంలోని పురాతన హనుమాన్ దేవాలయం శిధిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో ఆలయాన్ని పునర్నిర్మించుటకు ఆలయ కమిటీ అధ్యక్షులు గౌరిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం పూజారులు సత్యనారాయణ శర్మ, వినయ్ శర్మ, మహేష్ శర్మలు పూజలు చేయగా మార్కింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి దండరామిరెడ్డి, మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ సంయుక్త కార్యదర్శి కాయిత మాధవరెడ్డి, సభ్యులు పిన్నింటి తిరుపతిరెడ్డి, కోడూరి భూలక్ష్మికరుణాకర్, రుద్ర రామేశ్వరాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆరంభించారు... ఆదమరిచారు

- అసంపూర్తిగా మరుగుదొడ్లు, స్నానపు గదులు...
- పైపు లైన్ వేయడం మరిచిన కాంట్రాక్టర్
- ఇబ్బందుల్లో సందర్శకులు - అరకొర వసతులతో జాతర





నవతెలంగాణ-గీసుగొండ

జాతరకు వచ్చిన సందర్శకుల సౌకర్యార్థం ఎమ్మెల్యే రేవూరి సీడీఎఫ్ నిధుల నుండి రూ.60 లక్షలు మంజూరు చేసారు. వెంటనే పనులు ప్రారంభించి పూర్తిచేసి జాతర ప్రారంభం అయ్యే సరికి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కాంట్రాక్టర్లతో అన్నారు. రూ.20 లక్షలకు ఒకటి చొప్పున మొత్తం మూడు మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మాణం చేపట్టారు. ఒకటి పూర్తయి సందర్శకులకు అందుబాటులోకి రాగ, పల్లె ప్రకతి వనం వద్ద నిర్మిస్తున్న మరుగుదొడ్లు, స్నానపు గదులు పూర్తి కాక అసంపూర్తిగా వున్నాయి. జాతర నడిబొడ్డున నిర్మిస్తున్న స్నానపు గదులకు పైపులైను వేయడం మరిచారు. దీనితో స్నానపు గదిలో నీళ్ల దుకాణాల్లోకి వస్తుండడంతో దుకాణదారులు, వాహనదారులు, సందర్శకులు ఇబ్బందులు పడున్నారు.

పందులకు నిలయం...

ఈ స్నానపు గదుల నుంచి వచ్చే నీరు పోవడానికి సుమారు రూ.10 లక్షల నిధులతో సైడ్ డ్రైనేజీ పనులను చేయవలసి ఉండగా ఆ పనులు పూర్తికాక నీరు రోడ్డు మీదికి వెళ్తుండడంతో ఆ నీరు పందులకు నిలయంగా మారి ఆ ప్రాంతం అంతా దుర్గంధంగా మారింది.జాతరకు వచ్చే భక్తులు అనారోగ్య పాలయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.సబందిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం వుంది.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన కడియం కావ్య



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్‌ను వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య మర్యాదపూ ర్వకం గా కలిశారు. మం గళవారం హైద్రాబా ద్‌లోని కేసీఆర్ నివాస గృహంలో ఆయనును కలి సి పుష్పగుచ్ఛం అందించారు. తనపై నమ్మకంతో అభ్యర్థిగా ప్రకటించినందుకుకృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలని కేసీఆర్ ఆశీర్వదించారు.

మృతుడి కుటుంబానికి డీసీసీబీ చైర్మన్ మార్నేని పరామర్శ



నవతెలంగాణ-వరంగల్

వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లిలో బిర్రు ఉప్పలయ్య సోమవారం అకాల మరణం చెందగా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సొసైటీ డైరెక్టర్ పద్మ కుమారస్వామి, ఎంపీటీసీ ముంజ చేరాలు కుటుంబ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ బిర్రు దేవేందర్, బాబు, డాక్టర్ రామన్నలను ఓదార్చి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ పరామర్శలో సెర్ప్ సీసీగోలి కొమురయ్య, బిర్రు మహేందర్ మాదిగ, బొ క్కల నారాయణ మిద్దె పాక రవీందర్, ముత్యం దేవేంద్ర సంపత్, దుగ్యాల జ్యోతి మాధవరావు, ప్రజా ప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.